# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి-4 సంచిక: 03 పేజీలు - 8 వెల-రూ 5:00

శుక్రవారం 19, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## ప్రశాంతంగా ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష



**నల్లగొండ,మే18,(ప్రజా మంటలు) :** తెలంగాణ వ్యాప్తంగా రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశానికి గురువారం నిర్వహించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశపరీక్ష ప్రశాం తంగా జరిగింది. నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సమావేశమైన అధికారులు సెట్ నిర్వహణను పరిశీలించారు. అనంతరం నల్గొండ లోని ఎస్వీఆర్ పాఠశాల ఆవరణలోని డీపీఎంఎస్ ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఎంజీయూ వైస్ ఛాన్స్‌లర్ ,టీఎస్ ఎడ్‌సెట్ చైర్మన్ ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి , రిజిస్టర్ ప్రొఫెసర్ టి కృష్ణారావు తనిఖీ చేశారు. వారి వెంట టీఎస్ ఎడ్‌సెట్ ప్రత్యేక పరిశీలకులు బొడ్డుపల్లి రామకృష్ణ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వి రాఘ వేంద్ర, టీఎస్ ఎడ్‌సెట్ అధికారులు ఉన్నారు. తొలి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించగా.. 10,725 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 8,981 మంది హాజరయ్యారు.

## కుదేలవుతున్న గృహనిర్మాణ రంగం

- ధరల పెరుగుదలలో ఇళ్ల ధరలకు రెక్కలు
- జిఎస్టీ వడ్డింపులతో కోలుకోని నిర్మాణరంగం



**న్యూఢిల్లీ,మే18,(ప్రజా మంటలు) :** కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణ రంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచన కూడా రావకుండా చేశారు. కోటి పెడితే కానీ ఓ డబుల్ ఇల్లు రాలేని దుస్తితి నెలకొంది. అందుకే సామాన్యులు ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. గుడ్డిలో మెల్ల అన్న చందంగా తెలంగాణలో డబుల్ ఇళ్ల కార్యక్రమానికి ఆదరణ వస్తోంది. పేదలు తమకు కూడా

మిగతా... 2లో

## లక్షమందితో బిసిసభ

- బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా..
- బర్రెలు,గొర్రెలు ఇచ్చి బిసిల మోసం
- బిసిబంధు ప్రకటించకుండా కుట్ర
- హైదరాబాద్ వేదికగా లక్షమందితో బిసిసభ
- బిసి డిక్లరేషన్ ప్రకటించిన బిజెపి



**హైదరాబాద్,మే18(ప్రజా మంటలు) :** బీసీలకు గొర్రెలు, బర్రెలు ఇవ్వటం వెనుక కుట్ర దాగుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. బీసీబంధు ప్రకటించటానికి ఇబ్బంది ఏంటో సీఎం కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో హైదరాబాద్ వేదికగా లక్షల మందితో బీసీ శంఖారావ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

మిగతా... 2లో

## ఉత్కంఠకు తెర

- కర్నాటక సిఎంగా సిద్ధరామయ్య
- డిప్యూటి సిఎంగా డికె శివకుమార్
- ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్ అధిష్టానం
- పలు దఫాలు చర్చించిన అనంతరం నిర్ణయం
- పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్‌గా డికె
- 20న కొలువు తీరనున్న కర్నాటక ప్రభుత్వం
- వివరాలు వెల్లడించిన ఎఐసిసి కార్యాదర్శి కెసి వేణుగోపాల్



**న్యూఢిల్లీ,మే18,(ప్రజా మంటలు) :** కర్నాటక ముఖ్యమంత్రి ఎవరన్న ఉత్కంఠకు కాంగ్రెస్ అధిష్టానం తెరదించింది. సుదీర్ఘ చర్చల తరవాత హైకమాండ్ సిద్దరామయ్యనే ముఖ్యమంత్రిగా ప్రకటించింది. డీకే శివకుమార్ కూడా రేసులో ఉన్నప్పటికీ...సీనియర్ నేత అన్న గౌరవంతో సిద్దరామయ్యకే సిఎం పదవి కట్టబెట్టింది. ఇక డిప్యూటీ సీఎం పదవిని డికె శివకుమార్‌కు అప్పగించింది. అన్ని విధాలుగా ఆలోచించిన తరవాతే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎఐసిసి స్పష్టం చేసింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ ఈ విషయం వెల్లడించారు. డీకే శివకుమార్ పార్టీ కోసం చేసిన కృషిని అభినందించింది. శివకుమార్, సిద్దరామయ్యలో ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంలో చాలా చర్చలు జరిగాయన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో సంప్రదింపులు జరిపిన తరవాత సిద్దరామయ్యను ఎంపిక చేశారు. శివకుమార్‌ని పీసీసీ ప్రెసిడెంట్‌గా కొనసాగించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. 2024లో లోక్‌సభ ఎన్నికలు ముగిసేంత వరకూ ఆయనే పిసిసి చీఫ్‌గా కొనసాగుతారని వేణుగోపాల్ స్పష్టం చేశారు. మే 20న శనివారం బెంగళూరులో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కొందరు మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారని వెల్లడించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తమ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే ప్రతి పార్టీనీ ఆహ్వానిస్తామని

మిగతా... 2లో



## జివో 111 ఎత్తివేత

- జివో 111 రద్దుకు కేబినెట్ నిర్ణయం
- హెచ్‌ఎండీఏ పరిధి విధివిధానాలే ఆ గ్రామాలకు వర్తింపు
- 39 డిఎంహెచ్‌వో పోస్టుల మంజూరు
- విఆర్‌ఎలను రేగ్యులరైజ్ చేసేందుకు కేబినెట్ నిర్ణయం
- రెండో విడత గొర్రెల పంపిణీకి నిర్ణయం.
- వనపర్తిలో జర్నలిస్ట్ భవనానికి, ఖమ్మంలో 23 ఎకరాలు కేటాయింపు
- మైనార్టీ కమిషన్‌లో జైన్ కమ్యూనిటి చేరుస్తూ నిర్ణయం
- టిఎస్‌పిఎస్‌లో 10 పోస్టులు కొత్తగా భర్తీ
- మక్కలు, జొన్నలు కొనేందుకు నిర్ణయం
- ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ స్కిమ్ పేజ్ 1, 2 కేబినెట్ నిర్ణయం
- సిఎం కెసిఆర్ అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన కేబినేట్
- వివరాలు వెల్లడించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మే18 (ప్రజా మంటలు) :** నూతన సచివాలయంలో సీఎం కేసీఆర్ అధ్యతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర లభించింది. హైదరాబాద్ శివారు జంట జలాశయాలకు రక్షణగా ఉన్న 111 జీవోను పూర్తిగా ఎత్తివేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి హరీష్ రావు ప్రకటించారు. హెచ్‌ఎండీఏ పరిధి విధివిధానాలే జోవో 111 గ్రామాలకు వర్తిస్తాయని చెప్పారు. తెలంగాణలో 38 డీఎంహెచ్ వో పోస్టులు మంజూరు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 33 జిల్లాలకు ఒక్కోటి చొప్పున..అలాగే హైదరాబాద్ పరిధిలోని జోన్ల వారీగా ఆరు డీఎంహెచ్ వో పోస్టులు మంజూరు చేసింది. అలాగే కొత్తగా ఏర్పడిన 40 మండలాల్లో పీహెచ్ సీలు మంజూరుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇకపోతే గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలను కాళేశ్వరం ప్రాజెక్టులతో లింక్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. హుస్సేన్ సాగర్‌ను కూడా కాళేశ్వరం ప్రాజెక్టుతో లింక్ చేయాలని నిర్ణయించారు. కులవృత్తులను బలోపేతం చేయాలని నిర్ణయం..ఇందుకోసం సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం...నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిపై పీడీ యాక్టులు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం మూడు గంటల పాటు సాయంత్రం 6:15 గంటల వరకు సాగింది. దాదాపు మూడు గంటలకు పైగా మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మిగతా... 2లో



## తెలంగాణ,రాయలసీమల్లో వేడిగాలులు

- రాయలసీమలో మరింత ఉధృతి
- మరో రెండురోజులు ఇదే పరిస్థితి

**హైదరాబాద్/విజయవాడ,మే18,(ప్రజా మంటలు) :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో

మిగతా... 2లో



## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

- 3వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న మెడ్‌ట్రాక్
- వైద్యపరికరాల తయారీకి అంగీకరించిన సంస్థ
- అమెరికా పర్యటనలో ఉన్న కెటిఆర్‌తో ప్రతినిధుల భేటీ

**న్యూయార్క్,మే18,(ప్రజా మంటలు):** అమెరికాకు చెందిన మరో భారీ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అంగికిరంచింది. వైద్య పరికరాల తయారీ రంగంలో పేరొందిన మెడ్ ట్రానిక్ కంపెనీ 3 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం

మిగతా... 2లో

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో భారీగా ఉద్యోగాలు

- 20వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- టెక్స్‌టైల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

**హైదరాబాద్,మే18,(ప్రజా మంటలు) :** సమీప భవిష్యత్తులో వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌లో దాదాపు 20వేల మందికి ఉపాధి, ఉద్యోగావ కాశాలు లభించే అవకాశాలున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు.కొత్తగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో అనేక కంపెనీలు వచ్చాయని, ఆయా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయని వివరించారు. ఇప్పటికే ఆయా కంపెనీలు ప్రాథమిక స్థాయిలో తమకు అవసరమైన ఉద్యోగులను నియమించు కున్నాయని, మరికొంత మందికి ఉపాధి కల్పించాయని తెలిపారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సంబంధిత అధికారులు, టెక్స్‌టైల్ పార్క్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంచి అవకాశాలున్నాయని

మిగతా... 2లో






## దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు

- మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒక్కటే
- మోడీకి వ్యతిరేకంగా విపక్షాలు కలసివస్తున్నాయి
- బిజెపిలో చేరిన వారు కాంగ్రెస్‌లోకి రావాలి
- మీడియాతో టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే18,(ప్రజా మంటలు) :** మోడీ,కెసిఆర్ ఒక్కటేనని వారి మధ్య రహస్య అవగాహన ఉందని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. త్వరలోనే కాంగ్రెస్ బీసీ పాలసీ ప్రకటిస్తామన్నారు. బీసీ గర్జన నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని, బీసీలకు వ్యతిరేకంగా బీజేపీ కమండల ఉద్యమం చేసిందన్నారు. మోదీని ప్రధాని చేస్తే బీసీల కడుపు నిండదన్నారు. పదవి పోయే ముందు బీజేపీకి బీసీలు గుర్తుకొస్తున్నారా అని ప్రశ్నించారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. మోదీని ఓడించడానికి కాంగ్రెస్ నాయకత్వం అవసరమని దేశంలోని అన్ని పార్టీలు అనుకుంటున్నాయన్నారు.

మిగతా... 2లో

## ప్రజానాడి




## జల్లికట్టుకు అనుమతి

- జల్లికట్టుకు అనుకూలంగా సుప్రీం తీర్పు
- జల్లికట్టు, ఎడ్లబండ్ల పోటీలపై పిటిషన్ల కొట్టివేత

**న్యూఢిల్లీ,మే18,(ప్రజా మంటలు) :** జల్లికట్టుకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. జల్లికట్టు పోటీలపై ఎలాంటి నిషేధం లేదని చెప్పింది. తమిళనాడు ప్రభుత్వం చేసిన చట్టానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

మిగతా... 2లో

# కుదేలవుతున్న గృహనిర్మాణ రంగం

**మొదటిపేజీ తరువాయి..**

ఓ ఇల్లు కావాలసి సర్కార్ వైపు చూస్తున్నారు. సొంత జాగా ఉన్న వారికి మూడు లక్షల సాయం ప్రకటించిన సిఎం కెసిఆర్ దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరుగుతోంది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తున్నారు. సిమెంట్, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్



బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహనిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగు తుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా మండలి తనపెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయ డుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని మండలి భేటీలో పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణంపై పన్నులు తగ్గించక పోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడం తో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడ దని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవలం పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదనసుంచి కేంద్రం బయటపడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి.

# తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

**మొదటిపేజీ తరువాయి..**

అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్‌తో... కంపెనీ ప్రతినిధులు చర్చలు జరిపారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. మెడ్ ట్రానిక్ నిర్ణయాన్ని మంత్రి కేటీఆర్ స్వాగతించారు. వైద్య పరికరాల తయారీ, అభివృద్ధి రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారిందని కేటీఆర్ ట్వీట్ చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ బహుళ జాతి కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరిస్తున్నారు. హైదరాబాద్‌కు వచ్చిన బహుళజాతి కంపెనీల గురించి వివరిస్తున్నారు.



అంతకు ముందు ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ ఆరన్ క్యాపిటల్ తెలంగాణ సర్కార్‌తో డీల్ కుదుర్చుకున్నది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్‌ను ఆరన్ క్యాపిటల్ చైర్మన్ డేవిడ్ వోల్ఫే నేతృత్వంలోని ఎగ్జిక్యూటివ్ బృందం కలిసింది. న్యూయార్క్‌లో ఆ భేటీ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం, ఆరన్ క్యాపిటల్ మధ్య సహకారం గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉన్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఆవిష్కరణ వ్యవస్థతో పాటు అత్యుత్తమ మౌళిక సదుపాయాలు, నైపుణ్యవంతమైన వర్క్‌ఫోర్స్ కూడా ఉన్నట్లు మంత్రి తెలిపారు. కంపెనీలను విలీనం చేయడంలో, కొనుగోలు చేయడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో, ఫైనాన్సింగ్, అడ్వైజరీ సేవల్లో ఆరన్ క్యాపిటల్ సంస్థ ప్రత్యేకత కలిగి ఉంది. అనేక రకాల పరిశ్రమలకు చెందిన క్లయింట్లు ఆ కంపెనీకి ఉన్నారు. మీడియా, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, కన్జూమర్ ప్రొడక్ట్స్, సర్వీసెస్, ఫుడ్ అండ్ బివరేజెస్, పరిశ్రమలు, టెక్నాలజీ, రియల్ ఎస్టేట్ లాంటి రంగాల్లో ఆ కంపెనీకి క్లయింట్లు ఉన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఇన్వెస్టర్ రౌండ్‌టేబుల్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఆ సమావేశాన్ని కౌన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, యూఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం చాలా ఆదర్శవంతంగా ఉంటుందని, ఎటువంటి వ్యాపారాన్ని అయిన మొదలుపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మాట్లాడిన విషయాలను ట్వీట్ చేశారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో తెలంగాణ సర్కార్ ప్రగతిశీల పథంలో వెళ్తున్నట్లు ఆయన మంత్రి తెలిపారు. తమ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇన్నోవేషన్ వ్యవస్థను ఉత్తేజ పరిచే విధంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొత్తం 14 రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ రంగాలకు విస్తృత రీతిలో అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండియాను లక్ష్యంగా ఎంపిక చేసుకునే పెట్టుబడిదారులకు తెలంగాణ స్వర్గధామంగా నిలుస్తుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఎటువంటి వ్యాపారాన్ని అయిన మొదలుపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మాట్లాడిన విషయాలను ట్వీట్ చేశారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో తెలంగాణ సర్కార్ ప్రగతిశీల పథంలో వెళ్తున్నట్లు ఆయన మంత్రి తెలిపారు. తమ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇన్నోవేషన్ వ్యవస్థను ఉత్తేజ పరిచే విధంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొత్తం 14 రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ రంగాలకు విస్తృత రీతిలో అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండియాను లక్ష్యంగా ఎంపిక చేసుకునే పెట్టుబడిదారులకు తెలంగాణ స్వర్గధామంగా నిలుస్తుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఇదే రౌండ్‌టేబుల్ సమావేశంలో ఇండియన్ కౌన్సుల్ జనరల్ రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా వ్యాపార అంశాల్లో.. తెలంగాణ, హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయన్నారు.

మంత్రి కేటీఆర్ చురుకు దనాన్ని ఆయన విశేషంగా మెచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ తన విన్నూత విధానాలతో హైదరాబాద్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నారని రణ్‌ధీర్ తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎన్ఆర్ఐ అఫ్ఫైర్స్ స్పెషల్ సెక్రటరీ ఈ విష్ణువర్ధన్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# లక్షమందితో బిసిసభ

మొదటిపేజీ తరువాయి..

రామరాజ్యం కోసం ఐదు నెలలు సమయం ఇవ్వాలని,తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని క్యాడర్‌కు బండి పిలుపునిచ్చారు. గురువారం బీజేపీ ఓబీసీ సమ్మేళనంలో మాట్లాడిన ఆయన.. తెలంగాణ లో భజరంగ్‌దళ్‌ను నిషేధించేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని అన్నారు. భజరంగ్‌దళ్‌ను నిషేధించడంలో కాంగ్రెస్‌తో కేసీఆర్ పోటీ పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుట్రను



తిప్పికొట్టటానికి హిందువులంతా ఏకంకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ క్యాబినెట్‌లో ముగ్గురు మాత్రమే బీసీ మంత్రులున్నారని... కేసీఆర్ కుటుంబానికి మాత్రం నాలుగు మంత్రి పదవులా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్ల తగ్గించి బీసీల పొట్టకొట్టిందని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీని అవమానించిన మూర్ఖుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. రూ.1600 కోట్లతో సచివాలయం కట్టిన కేసీఆర్... బీసీల ఆత్మగౌరవ భవనం ఎందుకు నిర్మించటంలేదని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల ప్రభావం తెలంగాణపై ఏ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. దళితబంధులో 30 శాతం కమిషన్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకుంటున్నారని ఆరోపించారు. 30 శాతం కమిషన్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ అవకాశం ఇచ్చిందని తెలిపారు. పాతబస్తీ ప్రజలకు రోడ్లు, ఉద్యోగాలు ఎందుకు ఇవ్వటం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ను తెలంగాణ బీజేపీ ప్రకటించింది. గురువారం నాగోల్ లో జరిగిన బీసీ మోర్చా సభలో బీసీ డిక్లరేషన్ ను రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రవేశపెట్టగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆమోదించారు. అధికారంలోకి వస్తే బీసీ జనాభా అధారంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించి అన్ని అధికారాలు అప్పగిస్తామని పేర్కొంది. విదేశాల్లో విద్యనభ్యసించాలనుకునే బీసీ విద్యార్థులందరికీ పరిమితి లేకుండా స్టాచ్యురేషన్ పద్ధతిలో అందరికీ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బీసీల్లోని చిన్న కులాలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సహా బీసీ ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు

## తెలంగాణ,రాయలసీమల్లో
# వేడిగాలులు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతీరోజు ఉష్ణోగ్రతలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఎండ ప్రభావం, వడగాల్పుల తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేస్తోంది. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు, మరికొన్ని చోట్ల ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించారు. మన్యం జిల్లా కొమరాడ, వైఎస్ఆర్ జిల్లా చాపాడు, వీరపనాయుని పల్లె, కమలాపురం, వల్లూరు, ముద్దనూరు, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు మండల్లాలో వడగాల్పులు వీచే అవకాశం ఉండగా, మిగిలిన చోట్ల కూడా ఎండ ప్రభావం ఉండనుంది. ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాల్లో ఉన్నవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాయలసీమ జిల్లాల్లో వేడి విపరీతమైంది. కోస్తాంధ్రలో కొనసాగిన తీవ్రమైన ఎండలు ఇప్పుడు రాయలసీమ జిల్లాల్లో విస్తరిస్తోంది. తెలంగాణ నుంచి వీస్తున్న పొడి గాలుల వలన రాయలసీమ జిల్లాల్లో వేడి గరిష్టంగా నమోదవుతోంది. తిరుపతి జిల్లాలోని పలు భాగాలు, నెల్లూరు జిల్లాలోని పలు భాగాలు, కడప, అన్నమయ్య, నంద్యాల కర్నూలు జిల్లాల్లో వేడి 45-46 డిగ్రీలను తాకుతోంది.పశ్చిమ గాలులు తగ్గుముఖం పట్టింది కాబట్టి, సముద్రపు గాలులు సాయంకాలంలోపు మధ్య ఆంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లోకి ప్రవేశిస్తుంది. దీని వలన ఉపసమనం అనేది ఖచ్చితంగా ఉంటుంది. అందువలనే నేడు ఉష్ణోగ్రతలు 43 అ నుంచి 44 అకి మాత్రమే పరిమితం అవుతుంది. కొన్ని ప్రదేశాల్లో మాత్రం 45 అ ని తాకుతుంది. అలాగే రాయలసీమ జిల్లాల్లో మాత్రం నిన్నటికంటే నేడు వేడి ఎక్కువగా ఉంటుంది. కడప?, అనంతపురం, నంధ్యాల, అన్నమయ్య జిల్లాలతో పాటుగా చిత్తూరు, సత్యసాయి జిల్లాల్లోనూ 40-44 అ ని తాకనుంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మాత్రం సాయంకాలం సమయంలో అక్కడక్కడ వర్షాలను చూడగలంఅని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు. తెలంగాణలో దిగువ స్థాయిలో గాలులు వాయువ్య దిశ నుండి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావం వల్ల రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణమే కొనసాగుతుందని అధికారులు చెప్పారు. రాగల మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొన్ని ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సుమారుగా 42 డిగ్రీల నుండి 44 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ చుట్టూ పక్కల జిల్లాలలో పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉంది. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాలలో, రేపు ఈ జిల్లాలలో పాటు ఈసాన్య జిల్లాలలో 43 డిగ్రీలు , 44 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో ఆకాశం నిర్మలంగా ఉంటుంది. నగరంలో పొగ మంచు ఉదయం సమయంలో ఏర్పడుతుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 39 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు వాయువ్య దిశ నుంచి గాలి వేగం గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వెదర్ బులెటిన్ లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వాతావరణ విభాగం తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే కొనసాగుతుందని అమరావతి వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధప్రదేశ్ లో కూడా పొడి వాతావరణమే ఉండనుంది. రాయలసీమలో కూడా వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే ఉండనుందని అధికారులు తెలిపారు. రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సగటు ఉష్ణోగ్రత కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకూ ఎక్కువగా ఒకటి లేదా రెండు చోట్ల నమోదయ్యే అవకాశం ఉంది.రాయలసీమ జిల్లాల్లో వేడి విపరీతమైంది. నిన్నటి వరకు కోస్తాంధ్రలో కొనసాగిన తీవ్రమైన ఎండలు ఇప్పుడు రాయలసీమ జిల్లాల్లో విస్తరిస్తోంది. తెలంగాణ నుంచి వీస్తున్న పొడి గాలుల వలన రాయలసీమ జిల్లాల్లో వేడి గరిష్టంగా నమోదవుతోంది. తిరుపతి జిల్లాలోని పలు భాగాలు, నెల్లూరు జిల్లాలోని పలు భాగాలు, కడప, అన్నమయ్య, నంద్యాల కర్నూలు జిల్లాల్లో వేడి 45-46 డిగ్రీలను తాకుతోంది. నేడు కోస్తాంధ్రలో ఎండ వేడి కాస్తంత తగ్గుముఖం పట్టనుంది. మరీ ఎక్కువగా ఎండ ఉండదు కానీ వేడి అనేది కొంచం ఉంటుంది. నేడు పశ్చిమ గాలులు తగ్గుముఖం పట్టింది కాబట్టి, సముద్రపు గాలులు సాయంకాలంలోపు మధ్య ఆంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లోకి ప్రవేశిస్తుంది. దీని వలన ఉపసమనం అనేది ఖచ్చితంగా ఉంటుంది. అందువలనే నేడు ఉష్ణోగ్రతలు 43 అ నుంచి 44 అకి మాత్రమే పరిమితం అవుతుంది. కొన్ని ప్రదేశాల్లో మాత్రం 45 అ ని తాకుతుంది. అలాగే రాయలసీమ జిల్లాల్లో మాత్రం నిన్నటికంటే నేడు వేడి ఎక్కువగా ఉంటుంది. కడప?, అనంతపురం, నంధ్యాల, అన్నమయ్య జిల్లాలతో పాటుగా చిత్తూరు, సత్యసాయి జిల్లాల్లోనూ 40-44 అ ని తాకనుంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాల్లో మాత్రం సాయంకాలం సమయంలో అక్కడక్కడ వర్షాలను చూడగలం' అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

# జివో 111 ఎత్తివేత

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరించారు. రంగారెడ్డి జిల్లాలో 111 జీవో ను పూర్తిగా ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. హెచ్ఎండీఏ పరిధి విధివిధానాలే జోవో 111 గ్రామాలకు వర్తింపు చేస్తూ నిర్ణయించారు. అలాగే తలంగాణలో 38 డీఎంహెచ్ వో పోస్టులు మంజూరు చేశారు. కొత్తగా 40 మండలాల్లో పీహెచ్ సీలు మంజూరు చేశారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పర్మినెంట్ ఉద్యోగులను పెట్టాలని నిర్ణయించారు. జైన్ కమ్యూనిటీని మైనార్టీ కమిషన్ పరిధిలోకి తీసుకురావటం. ఆ వర్గానికి చెందినవారికి సభ్యుడిగా అవకాశం ..మొత్తం కమిషన్ లో 9 మంది సభ్యులుగా నిర్ణయించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బలోపేతం చేస్తూ కొత్తగా 10 పోస్టులు మంజూరుకు ఆమోదం ఇచ్చారు. వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉమామహేశ్వర లిఫ్ట్ ఫేజ్ 1, ఫేజ్ 2ల ప్రాజెక్టు పనులకు ఆమోదం లభించింది. గొర్రెల పథకానికి సంబంధించి మరో 15 రోజుల్లో రెండవ విడత గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వనపర్తిలో జర్నలిస్టు భవనానికి పది గుంటల భూమిని మంజూరు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసకకుంది. ఖమ్మంలో జర్నలిస్టుల ఇండ్ల కోసం 23 ఎకరాల భూమిని మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇకపోతే రాష్ట్రంలో మక్కలు, జొన్నల కొనుగోలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తండాకు ప్రైమరీ హెల్త్ సెంటర్ ను మంజూరు చేస్తూ నిర్ణయించారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు నిర్వమించాలని నిర్ణయించారు. .ఒక్కోరోజు ఒక్కో కార్యక్రమం ఉండేలా కార్యాక్రమాలను చేపట్టబోతున్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నవారిని మరింత ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన కేబినెట్ కమిటీ ఏర్పాటు చేశారు. మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి సభ్యులుగా ఉండనున్నారు. ఈ



సబ్ కమిటీ విశ్వబ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులు, రజకులు, మేదరి, కుమ్మరి తదితర వృత్తి కులాల వారికి ప్రోత్సాహకాలు అందించేలా విధివిధానాలు ఖరారు చేయాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం ఆదేశించారు. ఈ సబ్ కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పథకం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే రోజుల్లో కొడపోచమ్మ సాగర్ లో ఉన్న కాళేశ్వరం జలాలతో మూసీ, గండిపేట్, హిమాయత్ సాగర్ ను లింక్ చేయాలని కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. స్వచ్ఛమైన మూసీగా మార్చడం సహా గండిపేట, హిమాయత్ సాగర్‌ను నిండు కుండలా మార్చాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాక, హుస్సేన్ సాగర్‌ను కూడా గోదావరి జలాలతో లింక్ చేయాలని, అందుకు డిజైన్లను రూపకల్పన చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల మీద ఉక్కుపాదం మోపాలని కేబినెట్ నిర్ణయించింది. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పీడి యాక్ట్ పెట్టాలని కేబినెట్ ఆదేశం ఇచ్చింది.

# ఉత్కంఠకు తెర

**మొదటిపేజీ తరువాయి..**

తెలిపారు. మొత్తంగా సిద్ధరమాయ్య ఎంపికతో గత ఐదు రోజులుగా సాగతున్న కర్ణాటక కొత్త సీఎం ఎంపికపై సందిగ్ధత వీడింది. సీఎం అభ్యర్థిగా సిద్ధరామయ్య.. డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ ను ఎంపిక చేసినట్టు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. సీఎం ఎంపికపై డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో పార్టీ హైకమాండ్ పలుదఫాలు చర్చలు జరిపిందన్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. డీకే శివకుమార్ డిప్యూటీ సీఎంతో పాటు పీసీసీ చీఫ్‌గా కొనసాగుతారని వెల్లడించారు. మే 20న సీఎంగా సిద్దరామయ్య, డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్‌తో పాటు మరి కొంతమంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. బెంగళూరులో సాయంత్రం జరిగే సీఎల్పీ భేటీలో సిద్ధరామయ్యను సీఎల్పీ నేతను ఎన్నుకుంటారని చెప్పారు. కర్ణాటకలో పార్టీ విజయానికి విజయానికి రాహుల్ గాంధీ , ప్రియాంక తోడ్పడ్డారని చెప్పారు. కర్ణాటకలో అందరూ కలిసి పనిచేశారని చెప్పారు. ఏఐసీసీ చీఫ్ ఖర్గే నెల రోజుల పాటు కర్ణాటకలో ప్రచారం చేశారని తెలిపారు. కర్ణాటక విజయంతో కాంగ్రెస్ జోష్ లోకి వచ్చిందన్నారు.

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో
# భారీగా ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి..**

తెలిసి, పాలకుర్తి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే రెండు విడతలుగా వెయ్యి మందికి శిక్షణ పూర్తి చేశామన్నారు. మరో 2 వేల మందికి శిక్షణ జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ కల్లా ఈ శిక్షణ పూర్తి చేస్తామ న్నారు. అక్టోబర్ నెలకల్లా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న అర్హులైన వారికి వరంగల్ టెక్స్టైల్ పార్క్‌లో దశల వారీగా ఉద్యోగావకాశాలు లభించే విధంగా చేస్తామన్నారు. ఇదే విషయమై ఆయా కంపెనీల బాధ్యులు, అధికారులతో కలిపి సమీక్షించామని మంత్రి వెల్లడించారు. గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు యూనిఫామ్స్ వంటి ఆర్డర్లు అప్పగించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలకు లేఖలు రాస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ సమీక్షలో టీఎస్ ఐఐసీ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, టెక్స్ టైల్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ మిహిద్, టెక్స్ టైల్స్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశం, వరంగల్ లోని కీ టెక్స్ కంపెనీ ప్రతినిధి మనోజ్ కుమార్, యంగ్ వన్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు

**మొదటిపేజీ తరువాయి..**

కర్ణాటకలో చక్రం తిప్పాలని చూసిన కేసీఆర్ నడుములు విరగొట్టారని, కేసీఆర్, మోదీ వేరు వేరు కాదని రేవంత్ అన్నారు. జేడీఎస్‌ను గెలిపించాలని కేసీఆర్ ప్రయత్నించారని, కర్ణాటకలో బీజేపీ చేసిందే తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తోందన్నారు. కర్ణాటక ఫలితాలను దేశవ్యాప్తంగా చర్చిస్తున్నారని, ఇక మోదీ బ్రాండ్‌కు కాలం చెల్లిందన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా కర్ణాటక ప్రజలు నిలబడ్డారని కొనియాడారు. కర్ణాటక ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెట్టిందని, మోదీ కుట్రలను కర్ణాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష సంబంధం లేనివాళ్ళు కూడా కర్ణాటక ప్రజలను అభినందించారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. వివేక్, ఈటల, విశ్వేశ్వర రెడ్డి లాంటి వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానిస్తున్నమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ వివేక్, ఈటల, కొండా లాంటి వాళ్ళు క్షణికావేశంలో బీజేపీలో చేరారని, బీజేపీ సిద్దాంతంతో సంబంధంలేనివాళ్ళు కొందరు బీజేపీని నమ్మి ఆ పార్టీలో చేరారన్నారు. సీఎం కేసీఆర్ వ్యతిరేక పునరేకీకరణ చేయా లనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తాను నాయకుడ్ని కాదని, సోనియా, ఖర్గేలే నాయకులన్నారు. తన వల్ల ఇబ్బంది అవుతుంది అనుకుంటే... ఒక మెట్టు కాదు పది మెట్లు దిగడానికి తాను సిద్ధ మన్నారు. కర్ణాటక ఫలితాలపై బండి సంజయ్, కేసీఆర్ ఒకేలాగా మాట్లాడుతున్నారని, బండి సంజయ్ మాటలను సీఎం సమర్ధించినట్టే ఈరోజు కర్ణాటక, రేపు తెలంగాణ, తర్వాత దేశమంతా కాంగ్రెస్ వస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బ్రతికింది కాంగ్రెస్ పార్టీ వల్లేనన్నారు. సీఎం కేసీఆర్‌కు ఓటమి అర్థమై తప్పించుకోవడానికి ఎమ్మెల్యేలపై నెపం వేస్తున్నారని విమర్శించారు. ప్రజా సొమ్ముతో వేరే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇస్తారా? అని ప్రశ్నించారు.

# జల్లికట్టుకు అనుమతి

**మొదటిపేజీ తరువాయి..**

గతంలో ఇచ్చిన తీర్పును జస్టిస్ జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయ మూర్తుల రాజ్యాంగ ధర్మాసనం కొట్టేసింది. జల్లికట్టు క్రీడను, మహారాష్ట్రలో ఎద్దుల బండ్ల పోటీలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేసింది. జల్లి కట్టు తమిళనాడు సంస్కృతిక వారసత్వంలో భాగమని అసెంబ్లీ ప్రకటించినప్పుడు, న్యాయవ్యవస్థ అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని తెలపదని వ్యాఖ్యానించింది. జంతు హింస చట్టం జల్లికట్టుకు వర్తించదని తెలిపింది. జల్లికట్టు తమిళనాడు ప్రతీక అని.. పోటీల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తామని కోర్టుకు లిఖిత పూర్వక హామీ ఇచ్చింది తమిళనాడు ప్రభుత్వం. ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా తమిళనాడులో జల్లికట్టు క్రీడను నిర్వహిస్తారనే సంగతి తెలిసిందే. దీనిని ఎద్దులను మచ్చిక చేసుకునే క్రీడగా చెబుతారు. జల్లికట్టును అనుమతిస్తూ 2017 లో చట్టం చేసింది తమిళనాడుప్రభుత్వం.



## పెంబర్తిలో చంద్రగిరి బంగారమ్మ మృతి

**జనగామ మే 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యనిపుణుడు, దళిత నాయకుడు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, వారి సోదరులు స్వామి ఫుట్‌వేర్ ప్రొప్రైటర్ చంద్రగిరి స్వామి, పంచాయతీరాజ్ శాఖ డీఈ ఇంజినీర్ చంద్రగిరి శ్రీనివాస్ ల మాతృమూర్తి, బీఎస్ఎన్ ఎల్ జేటీవో చంద్రగిరి ప్రసాద్ నాన్నమ్మ చంద్రగిరి బంగారమ్మ (90) బుధవారం రాత్రి అకాల మృతి చెందారు. ఆ మాతృమూర్తి పార్థీవ దేహం పెంబర్తి లోని వారి స్వగృహంలో ఉంచారు. జిల్లాలోని ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి రామ్ రెడ్డి మృతి

### పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి

**చిగురుమామిడి మే 18 ( ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి రామ్ రెడ్డి గత నాలుగు రోజుల క్రితం మరణించగా వారి నివాసంలో వారి కుమారులైన భగవాన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి లను



పరామర్శించారు. రామ్ రెడ్డి మరణం తీవ్ర బాధాకరమని సర్పంచ్ గా ప్రజలకు ఎనలేని సేవ అందించారని ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితులుగా అజాతశత్రువుగా ఉన్నారని అన్నారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఆయన వెంట గవ్వ కిషన్ రెడ్డి, దొనపాటి రాజిరెడ్డి, ముస్కు మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా రుద్ర హోమం

**కోరుట్ల టౌన్ మే 19 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ అన్నపూర్ణ సమేత రామేశ్వరాలయంలో వైశాఖ మాసంలో జరుగుతున్న విశేష కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు మాస




శివరాత్రి పర్వదిన సందర్భంగా పట్టణ పురోహితులు, దేవాలయ ప్రధాన అర్చకులు వేద పండితులు పాలెపు రాజేశ్వర్ శర్మ వైదిక నిర్వహణలో గత 28 రోజులుగా విశేష కార్యక్రమాలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర పారాయణం మరియు రుద్ర హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాజేశ్వర్ శర్మ మాట్లాడుతూ ఐశ్వర్యం ఈశ్వరా దిచ్ఛేత్ శాస్త్ర వచనం అని ఆ పరమశివుణ్ణి ఎవరైతే త్రికరణ శుద్ధితో కొలుస్తారో వారికి ఎటువంటి గ్రహ భాదలు ఉండవని అందునా మాస శివరాత్రి నాడు ప్రదోష కాలంలో ఎవరైనా శివ పూజ చేస్తే వారి కష్టాలన్ని తొలగుతాయని ప్రభోదించారు. ఈ దేవాలయం ఎంతో మహిమాన్వితమైనదని దేవాలయ పునరుద్దరణ జరుగుతున్నదని ప్రతి సోమవారం అన్నదానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తగ్గిన వైన్స్ ధరలు

### అమలు చేయని వైన్ షాపు యజమానులు

### పాత స్టాక్ ఉన్నదని బుకాయింపు

**ఎల్కతుర్తి మే 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని రెండు వైన్ షాపులు ఉన్నాయి. ఒక్కొక్క క్వాటర్ తరఫున పది రూపాయలు తగ్గించడం జరిగినది. ఇప్పటివరకు కూడా దించిన రేటు అమ్మకపోవడం వలన మద్యం ప్రియులు ఎంతో నష్టపోతున్నారు. ఇదేమిటి అని యజమాలను అడుగగా పాత స్టాక్ ఉన్నది. ఆ స్టాక్ అయిపోయే వరకు ఇదే రేటుతో అమ్ముతామని బుకాయిస్తూ కస్టమర్లను బెదిరిస్తున్నారు. ఒకవేళ రేట్లు పెరిగినచో పెరిగిన నిమిషం నుండే రేట్లు పెరిగాయని చెప్పి



దౌర్జన్యంగా వసూలు చేసేవారు. ఇప్పటివరకు కూడా ఎక్సేంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని మద్యం ప్రియులు హోగ్రామ్ చేస్తున్నారు. ఇప్పటికైనా గవర్నమెంట్ అధికారుల చొరవతో తగ్గిన ధరలకే మద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు. వైన్స్ షాపుల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### బిఆర్ఎస్ క్రిస్టియన్ నాయకులు గోనె సోలమన్ రాజుకు

## ఎం.ఎల్.సి.గా ప్రభుత్వం అవకాశం కల్పించాలి

**జనగామ మే 18 (ప్రజామంటలు):** 33 జిల్లాల తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, బిఆర్ఎస్ క్రిస్టియన్ నాయకులు గోనె సోలమన్ రాజు కి ఎం.ఎల్.సి. గా ప్రభుత్వం అవకాశం కల్పించాలని జనగామ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లాల క్రైస్తవుల మధ్య ఐక్యతను తెచ్చి, సమాజ భద్రత, శ్రేయస్సును పెంపొం దించే కమ్యూనిటీ సమస్యలపై త్వరిత చర్యను చూపిన బిఆర్ఎస్ సీనియర్ క్రైస్తవ నాయకులు, తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్, జనరల్ సెక్రటరీ గోనె సోలమన్



అధ్యక్షుడు కొంగరి మోజెస్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావును కోరారు. గురువారం జనగామలో జరిగిన వివిధ నియోకవర్గస్థాయి పాస్టర్స్ సమావేశం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోకవర్గాల్లోనూ క్రిస్టియన్లు పై జరుగుతున్న దాడుల పై నిరంతరం పోరాటం చేస్తున్న గోనె సోలమన్ రాజు కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించిన సీఎం ను అభినందిస్తున్నమన్నారు. హైదరాబాద్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహంతో చరిత్ర సృష్టించారన్నారు. మొత్తం 33 రాజ్‌ని పాస్టర్లు మద్దతుగా నిలుస్తున్నమన్నారు.

సిఎం, పెండింగ్ సమ స్యలు పూర్తి చేయాలని, లక్ష మంది క్రైస్తవులతో తెలంగాణ క్రైస్తవ ఐక్య మహాసభ, హైదరాబాద్ సమావేశానికి సహకారం, అనుమతి ఇచ్చి సభకు హజరు కావాలని సి.ఎం. ను కోరారు. ఈ సమావేశంలో శాగ లాజర్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇన్ చార్జి నంగునూరి టెక్నా, రఘునాథ్ పల్లి ఇంఛార్జి గుండె జోసెఫ్, ప్రభాకర్, సమ్యూల్ కరుణాకర్, ఆశీర్వాదం, ఉదయ్ బాష్కర్, విద్యా సాగర్, అనిల్, బద్రుపాల్ నాయక్, బర్నబస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

### మంత్రి తలసాని

**సికింద్రాబాద్ మే 18 (ప్రజామంటలు):** ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. గురువారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని సీ క్లాస్ ప్రాంతంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి డ్రైనేజీ లైన్‌ను పునరుద్ధరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలనీలోని అన్ని రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని చెప్పారు. తమ నల్లా కనెక్షన్ లు ఇప్పించాలని పలువురు మహిళలు మంత్రిని కోరగా, వెంటనే కనెక్షన్లను ఇవ్వాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రజల అవసరాల కోసం కమ్యునిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 25 లక్షలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే ప్రతిపాదనలను



అందజేయాలని ఆదేశించారు. నియో జక వర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ, వాటర్ వంటి అనేక సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం ప్రభు, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజు ఉన్నారు.

### ఆదర్శ మాతృమూర్తి మాచర్ల కొమురమ్మను సన్మానించి

## పాదాభివందనం చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**జనగామ మే 18 (ప్రజామంటలు):** అమ్మ మాచర్ల కొమురమ్మ అందురాలు. తన కొడుకును కష్టపడి పట్టుదలతో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతిని డాక్టర్ చదివించి దేశ రక్షణ కోసం సైన్యం లోకి పంపిన ఆదర్శ మాతృమూర్తి. దేశం గౌవించదగిన ఆ తల్లిని గురువారం జనగామలో పిఆర్‌టియూ టిఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్మానించి పాదాభివందనం చేశారు. నేను అందురాలిని. చేతికి అందివచ్చిన కొడుకు నాకు నా కుటుంబానికి దగ్గర ఉండి ఆసరాగా ఉండాలనే స్వార్ధంతో అమ్మ అలోచించ లేదు. తల్లి సేవ కన్నా భరతమాత సేవ మిన్నగా భావించింది. అందుకే భారత సైన్యం లోకి పంపిన తల్లి మాచర్ల కొమురమ్మ త్యాగం శ్లాఘనీయం.




### రోడ్డు ప్రమాదాల నివారణపై

## అధికారులు దృష్టి సారించాలి

### దొంగతనాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### గ్రామాలకు విపిఓ వ్యవస్థను పునరుద్ధరించాలి

### నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ భాస్కర్

**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా లో నమోదు అయిన కేసులు, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు అడిగారు. పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల దర్యాప్తు లు,పురోగతి లు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు వివరించారు. పెండింగ్ కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయల్ 100కు వచ్చే ప్రతి ఫోన్ కు విధిగా స్పందించడంతో పాటు సాధ్యమైనంత త్వరితంగా ఘటనా స్థలానికి చేరుకోవడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని మరింత పెంచేలా పని చేయాలని సూచించారు. డయల్ 100 ఫిర్యాదుల పట్ల రెస్పాన్స్ సమయం, క్లోజింగ్ సమయం ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఈ పెట్టి కేసులు నమోదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నేరల నియంత్రణతో పాటు దర్యాప్తు చేధనకు దోహదపడే సిసి కెమెరాలు నేను సైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, గ్రామ పెద్దలకు, వివిధ సంఘాల నాయకులకు, వివిధ యూనియన్ నాయకులకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. శాంతి



భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపిఓ వ్యవస్థను పునరుద్ధరించాలి. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. విపిఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పిచాలన్నారు.

ఈ సమావేశంలో డీఎస్పీ లు ప్రకాష్, రవీంద్ర రెడ్డి, ఎస్ బి, డిసిఆర్ బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్ రాజు, శ్రీనివాస్, సరిలాల్, సి.ఐ లు, రాంచందర్ రావు, లక్ష్మీనారాయణ, ఆరిఫ్ అలీ ఖాన్, కోటేశ్వర్, ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ లు, డిసిఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



### చండీ హోమం అన్నదాన కార్యక్రమానికి

## బైసాని సుబ్బారావు దంపతులు 25 వేల వితరణ

**వారణాసి మే 18 (ప్రజామంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో వారణాసిలో 17వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న శత చండీ కార్యక్రమం అన్నదాన కార్యక్రమానికి మాస శివరాత్రిని పురస్కరించుకొని గురువారం బైసాని సుబ్బారావు లక్ష్మీ సరళ కుమారి దంపతులు (అమెరికా) 25000/- రూపాయలు వితరణ చేశారు.

### మన ఊరు - మన బడి

## నిధులు మంజూరు

### పనులు ప్రారంభించిన ఎంపీపీ

**భీమదేవరపల్లి మే 18 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమానికి జెడ్పిటిసి వంగ రవి,



ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ గ్రామ సర్పంచ్ రజితతో కలిసి పాఠశాల పునరాభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ పథకం కింద 37 లక్షల నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ రజిత తెలిపారు. ప్రధమ ప్రాధాన్యతగా తాగునీరు, విద్యుత్ ప్రహరి గోడ, తరగతి గదుల మరమ్మతులు, మూత్రశాలలకు పూర్తి చేస్తామని అన్నారు.

### అందరికీ అందుబాటులో

## "కంటివెలుగు"

### ఉచిత మందులు, కళ్ళ అద్దాలు

**భీమదేవరపల్లి మే 18 (ప్రజామంటలు):** తెలంగాణలోని ప్రతి గ్రామంలో అంధత్వానికి గురైన ప్రజలకు, ఏ కంటి సమస్య ఉన్న, వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే కంటి వెలుగు కార్యక్రమం అని




జెడ్పిటిసి వంగ రవి, ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రామ్ నగర్ గ్రామంలో ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, సర్పంచ్ తో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి బాధితులు అందరూ ఉచిత కంటి పరీక్షా శిబిరంలో పాల్గొని ఉచిత మందులు, కళ్లద్దాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగర ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు కర్ర సహాయం

**జనగామ మే 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి జాపర్ గూడెం గ్రామానికి చెందిన సిరికొండ రాజమ్మ తన కూతురు గ్రామమైన ఇబ్రహీంపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించగా రాజమ్మ బంధువులు ఫోన్ చేసి రాజమ్మకు ఎవరు లేరని చందాలు వేసుకొని



దహన సంస్కారములు చేస్తున్నామని అంత్యక్రియలకు కర్ర సహాయం చేయమని కొరగానే శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున చైర్మన్ శాగ దేవరాజ్ కర్ర సహాయం చేశారు. ఫౌండేషన్ తరుపున అంత్యక్రియలకు కర్ర సహాయం 97 కు చేరింది.

# కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహంపై అభ్యంతరాలు

### ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై స్టే

### తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు అమలు

హైదరాబాద్,మే18(ప్రజా మంటలు) : ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై హైకోర్ట్ స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయకూడదని అంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మంలో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం రూపొందడంపై శ్రీకృష్ణ జాక్, ఆదిబట్ల కళాపీఠం, భారతీయ యాదవ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో 14 పిటిషన్స్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు..విగ్రహం ఏర్పాటుపై స్టే విధించింది.ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు వివాదాస్పదమైంది. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా లకారం ట్యాంక్ బండ్ వద్ద 54 అడుగుల ఎత్తయిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఏర్పాటు చేయాలనుకున్నారు. మొత్తం రూ.4 కోట్లతో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భావించారు. మే 28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నారు. అయితే ఈ విగ్రహం శ్రీకృష్ణుడి గెటప్‌లో ఉండటం వివాదానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీకృష్ణుడి గెటప్ లో ఏర్పాటు చేయడాన్ని యాదవ సంఘాలు తప్పుబడుతున్నాయి. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని..అయితే శ్రీకృష్ణుడి గెటప్‌లో మాత్రం వద్దని సూచిస్తున్నాయి. ఎన్టీఆర్జయంతి, వర్ధంతి టైంలో శ్రీకృష్ణుడికి నివాళు లర్పించడం ఆ దేవుడిని అపవిత్రం చేయడమేనంటున్నాయి. ఎన్టీఆర్ వేసిన ఇతర ఏ గెటప్‌లో అయినా విగ్రహాన్ని పెట్టుకోవచ్చని చెబుతున్నాయి. కానీ శ్రీకృష్ణుడి వేషాధారణలో మాత్రం వద్దని అంటున్నాయి. ఖమ్మం నగరంలో శ్రీకృష్ణుడు రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు వ్యతిరేకంగా సినీనటి కరాటే కళ్యాణి పోరాటం చేస్తున్నారు. ఆమె యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలిగా ఉండటంతో.. విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.





శ్రీకృష్ణుడు అవతారంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమంటే శ్రీకృష్ణుడిని కించ పరచడమే అని చెప్తున్నారు. ఇది యాదవుల మనోభావాలు తీవ్రంగా దెబ్బ తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కరాటే కళ్యాణి పోరాటంపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సీరియస్ అయ్యింది. మా అధ్యక్షుడు మంచు విష్ణు ఆమెకు నోటీసులు కూడా జారీ చేశారు. ఈ అంశంపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు. 'మా' పాలక వర్గాన్ని సంప్రదించకుండా కరాటే కళ్యాణి ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై మా ఆగ్రహం వ్యక్తి చేసింది. గత మా అసోసియేషన్ ఎన్నికల్లో కరాటే కళ్యాణి మంచు విష్ణు ప్యానెల్ తరపున పోటీ చేశారు.

# ప్రతివాడూ ఇల్లు ఎక్కడ అని అంటాడు..!

### కట్టిన ఇళ్లు కనిపించడం లేదా వాడికి

### నోరు పారేసుకున్న మంత్రి తలసాని

హైదరాబాద్,మే18,(ప్రజా మంటలు) : ప్రతి పనికిమాలినోడు ఇల్లు ఎక్కడ కట్టారని విమర్శలు చేస్తున్నాడు.. వాడికి కళ్ళు కనిపిస్తలేనట్లు ఉన్నాయని అంటూ.. విపక్షాలపై మంత్రి తలసాని నోరు పారేసుకున్నారు. జూబ్లీహిల్స్ కమలానగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ... 58 జీవో ప్రకారం పేదవారి ఇల్లు రెగ్యులరైజ్ చేసినం.. పెన్షన్‌లు ఇస్తున్నాం, డబల్ బెడ్ రూంలు కట్టి ఇస్తున్నాం, షాది ముబరక్, కళ్యాణ లక్ష్మి ఇస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చారు. 126 గుడిసెలను తొలగించి 210 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించామన్నారు. ఇవి పప్పు, బెల్లంలాగా ఎవరికి పడితే వారికి పంచడానికి ఉండదని తెలిపారు. గతంలో ఒక్కో ఇందిరమ్మ ఇల్లు కట్టడానికి లక్షన్నర అయ్యేదని.. ఇప్పుడు ఒక్కో డబల్ బెడ్ రూం ఇల్లు నిర్మించడానికి 9 లక్షల రూపాయల ఖర్చు అవుతోందని చెప్పారు. దేశంలో ప్రతి ఒక్కరూ చాలా మాట్లాడుతున్నారని... కానీ పేదల కోసం ఏమీ చేయరని



విమర్శించారు. అందరికీ ఇల్లు ఇస్తామని..ఎవరు భయపడవద్దని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.అయితే కార్యక్రమంలో భాగంగా ఓ మహిళపై మంత్రి తలసాని సీరియస్ అయ్యారు. తనకు



ఇల్లు కావాలని సదరు మహిళ మంత్రి కోరింది. అయితే సమాధానం చెప్పాల్సిన మంత్రి... ఇల్లు కావాలని అడుగుతున్న మాహిళపై మండిపడ్డారు. దేశంలో ఎవరైనా ఇలాంటి ఇల్లు కట్టారా అంటూ తిరిగి ఆ మహిళనే మంత్రి ప్రశ్నించారు.

# పార్టీ మారుతారంటూ తనపై దుష్ప్రచారం

### రేవంత్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు

### కాంగ్రెస్‌లో అప్పడే నాలుగు గ్రూపులు

### ఎవరికి వారే సిఎం అంటూ ప్రచారాలు

### తప్పుడు వార్తలపై మండిపడ్డ రాజగోపాల్

న్యూఢిల్లీ,మే18(ప్రజా మంటలు) : తాను మరోమారు పార్టీ మారుతున్నారంటూ వస్తున్న వార్తలను బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రాదు అని ఒక పత్రిక తాను అన్నట్లు వార్తలను రాస్తోందని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల తర్వాత ఎక్కడా ఈ మాటలు అనలేదని... కథనాలు సృష్టించి వార్తలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కొనలేక తనపై ఉపఎన్నికలలో దుష్ప్రచారం చేసి ఓటమి చెందేటట్లు చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకుని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించారని దుయ్యబట్టారు. కర్నాటక ఫలితాల తర్వాత కొంత మంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న మిత్రులు తిరిగి కాంగ్రెస్‌లోకి రమ్మని తనను అడుగుతున్న మాట వాస్తవమే అని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన తెలంగాణలో



కాంగ్రెస్‌లో గెలవాలని లేదన్నారు. కేంద్రంలో అధికారంలో లేకుండా, బలమైన నాయకత్వం లేకుండా తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి, ఉత్తమ్, జానా రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో నాలుగు గ్రూపులు తయారయ్యాయని విమర్శించారు. ఎన్నికలు జరగలేదు, ఫలితాలు రాలేదు అప్పుడే నాలుగు గ్రూపులు తమ నేత ముఖ్యమంత్రి అంటూ ప్రచారం మొదలుపెట్టాయని యెద్దేవా చేశారు.

తనకు పదవులు అవసరం లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అని తెలంగాణ ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఎన్నికలకు మరో ఆరు నెలల సమయం ఉందని... తెలంగాణలో బీజేపీ పుంజుకుంటుందని తెలిపారు. బీజేపీలో చేరకలు పెద్దఎత్తున ఉంటాయని చెప్పారు. నాపై అపవాదులు, దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు నమ్మవద్దని కోరుతున్నాను. తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం సునీల్ బన్సాల్‌తో గతరాత్రి గంటకు పైగా చర్చించాను. బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ కొనసాగుతారు. అధ్యక్ష పదవి కోసం ఎవ్వరూ లాబీయింగ్ చెయ్యడం లేదు.ఎన్నికల సంవత్సరం కాబట్టి బండి సంజయ్‌ను అధిష్టానం కొనసాగిస్తుంది. లేదంటే ఆయనకు వేరే భాధ్యతలు ఇస్తారు. అంతిమ నిర్ణయం అధిష్టానం తీసుకుంటుంది. బీజేపీని బలహీనపరిచే కుట్ర జరుగుతుంది. వారి కుట్రలు సాగవని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## కర్నాటక సిఎం ప్రమాణానికి

# సిఎంలకు ఆహ్వానం

### తెలంగాణ సిఎం కెసిఆర్‌కు ఓకే..జగన్‌కు నో

బెంగళూరు,మే18(ప్రజా మంటలు) : కర్ణాటకలో మే 20వ తేదీన కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా మే



20తేదీన సిద్దారామయ్య ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వీరితో పాటు సిద్దారామయ్య ప్రమాణస్వీకారోత్సవానికి తమిళనాడు, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఒడిశా ముఖ్యమంత్రులకు కాంగ్రెస పార్టీ ఆహ్వానం పంపింది. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ ఆహ్వానించింది. అయితే ఏపీ సీఎం జగన్‌కు మాత్రం ఆహ్వానం అంద లేదని తెలుస్తోంది. అయితే సిద్దరామయ్య ప్రమాణస్వీకారానికి తెలంగాణ సీఎం కేసీఆర్ వెళ్లరని తెలుస్తోంది. ఎందుకంటే కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ నేరుగా పోటీ చేయకపోయినా జేడీఎస్‌కు సీఎం కేసీఆర్ మద్దతు ఇచ్చారు. అక్కడ బీజేపీ,కాంగ్రెస్ ఓటమిని కేసీఆర్ పరోక్షంగా కోరుకున్నారు. అంతేకాకుండా దేశంలో కాంగ్రెస్, బీజేపీ లేని మూడో ఫ్రంట్ అధికారంలోకి రావాలని కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇక కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై మాట్లాడిన కేసీఆర్.. అక్కడి రాజకీయాలు వేరు ఇక్కడ రాజకీయాలు వేరని కాంగ్రెస్ విజయాన్ని కొట్టిపారేశారు. తెలంగాణ కన్నడ ఎఫెక్ట్ ఎంతమాత్రం ఉండబోదని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాల క్రమంలో సిద్దరామయ్య ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ వెళ్లరని సమాచారం.

కర్ణాటక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం సీఎం అభ్యర్థిపై సస్పెన్స్ కొనసాగింది. ఎట్టకేలకు నాలుగు రోజులు తరువాత సీఎం ఎవరనే దానిపై స్పష్టత వచ్చింది. సుదీర్ఘ చర్చల తరవాత కాంగ్రెస్ హైకమాండ్ సిద్దరామయ్యనే సీఎంగా ప్రకటించింది. డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 20 న మధ్యాహ్నం 12.30 గంటలకు బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో వీరిద్దరూ ప్రమాణం చేయనున్నారు. వీరితో పాటుగా పలువురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఏర్పాట్లలో మునిగిపోయింది.

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రివర్షన్

### న్యాయశాఖ తొలగించి భూగోళ శాస్త్రాలు అప్పగింత

న్యూఢిల్లీ,మే18,(ప్రజా మంటలు) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో స్వల్ప మార్పులు జరిగాయి. న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజును ఆ పదవి నుంచి తొలగించి, ఆయనకు భూగోళ శాస్త్రాల మంత్రిత్వ శాఖను అప్పగించారు. న్యాయ శాఖను అర్జున్ రామ్ మేఘవాల్‌కు అప్పగించారు. మోదీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీనికి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు. మేఘ్వాల్‌కు ప్రస్తుతం ఉన్న శాఖలతోపాటు అదనంగా న్యాయ శాఖను అప్పగించారు. ఈ ఆశ్చర్యకర పరిణామాన్ని



రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రస్తుతం పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖల సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. గతంలో ఆయన చీఫ్ విప్‌గానూ, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆయన రాజస్థాన్‌లోని బికనీర్ నియోజకవర్గం నుంచి 2009లో లోక్‌సభ సభ్యునిగా మొదటిసారి గెలిచారు. ఆయనకు 2013లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం లభించింది.

తాజా మార్పుల ప్రకారం అర్జున్ రామ్ మేఘ్వాల్ న్యాయ శాఖ సహాయ మంత్రిగా, ఇండిపెండెంట్ ఛార్జ్‌తో వ్యవహరిస్తారు. సుప్రీంకోర్టు కొలీజియం విధానంతో కిరణ్ రిజిజు ఘర్షణ పడిన నేపథ్యంలో ఆయన న్యాయ శాఖ మంత్రి పదవిని కోల్పోయారు. న్యాయమూర్తులను నియమించే కొలీజియం విధానం పారదర్శకంగా లేదని కిరణ్ రిజిజు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు భూగోళ శాస్త్రాల మంత్రిత్వ శాఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ నిర్వహించారు. ఈ శాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. కిరణ్ రిజిజు న్యాయ మంత్రి పదవిని 2021 జూలై 8న చేపట్టారు. ఆయన 2019 మే నుంచి 2021 జూలై వరకు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జి)గా వ్యవహరించారు.

## ఆలోచనతోనే బిజెపిలో చేరాం

### బిఆర్ఎస్‌ను ఓడించే సత్తా బిజెపికే ఉంది

### రేవంత్ కామెంట్స్‌పై ఈటెల స్పందన

హైదరాబాద్,మే18(ఆర్ఎన్ఎ): మేము కాంగ్రెస్‌లోకి వెళ్లడం కాదు..కాంగ్రెస్ సీనియర్లే బిజెపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. కోమటిరెడ్డి రాజ గోపాలరెడ్డి సహా ఎవరూ బీజేపీని వీడరని, బీజేపీ నుంచి బయటకు



వెళ్లే ప్రసక్తే లేదని ఈటల స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బయటకు పంపిన నాడు తనకు బీజేపీ గౌరవం, ధైర్యం ఇచ్చిందని ఈటల వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోకి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అహ్వానంపై ఈటల రాజేందర్ స్పందించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సీనియర్ నేతలే బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌ను ఓడించగలిగే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని, క్షణికావేశంతో కాదు.. ఆలోచనతో మాత్రమే బీజేపీలో చేరామని ఆయన స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ క్యారెక్టర్.. తెరిచిన పుస్తకమని, రేవంత్ చిల్లర మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదని ఈటల మండిపడ్డారు. వివేక్ , ఈటల, విశ్వేశ్వర రెడ్డి లాంటి వాళ్లు కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానిస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. వివేక్, ఈటల, కొండా లాంటి వాళ్ళు క్షణికావేశంలో బీజేపీలో చేరారని, బీజేపీ సిద్ధాంతంతో సంబంధంలేనివాళ్ళు కొందరు బీజేపీని నమ్మి ఆ పార్టీలో చేరారన్నారు. సీఎం కేసీఆర్ వ్యతిరేక పునరేకీకరణ చేయాలనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని అన్నారు.

## భట్టికి అస్వస్థతో పాదయాత్రకు విరామం

వికారాబాద్,మే18(ప్రజా మంటలు) : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. 19, 20 తేదీల్లో పాదయాత్రకు విరామం ప్రకటించారు. నవాబ్ పేట మండలం రుక్కంపల్లి వద్ద ఆయన స్వల్ప అస్వస్తతకు గురయ్యారు. ఎండలకు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేయడంతో ఫ్లూయిడ్స్ బాగా తగ్గాయని వైద్యులు ప్రకటించారు. ఇంకా షుగర్ లెవల్స్ పడిపోయినట్లు నిర్ధారించారు. వడదెబ్బ తగిలి డీ హైడ్రేషన్‌తో ఇబ్బంది పడుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు 48 గంటలు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరలు

వరంగల్,మే18,(ప్రజా మంటలు) : ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, డీసీ తండాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆఖరి గింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తి గా కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం ఎగుమతి అయిన కొద్ది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. త్వరతిగతిన కాంటాలు పెట్టాలని నిర్వహకులకు సూచించారు. అనంతరం ల్యాబర్తి లో రూ.16 లక్షలతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. హెల్త్ సబ్ సెంటర్లో మిషన్‌భగీరథ నీటి పైపులు, ల్యాబ్‌లో వివిధ పనుల కోసం రూ.4లక్షలను మంజూరు చేస్తానని తెలిపారు. రెండు నెలల్లో అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.

## వరకట్న వేధింపులకు భార్య మృతి

### భర్తకు యావజ్జీవ కారాగారం విధించిన కోర్టు

నారాయణపేట,మే18,(ప్రజా మంటలు) : వరకట్న వేధింపులతో భార్య మరణానికి కారణమైన భర్తకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.15 వేల జరిమానా విధిస్తూ నారాయణపేట జిల్లా సెషన్స్ జడ్జి ఎండీ రఫీ తీర్పు చెప్పారు. 2003లో మక్తల్‌కు చెందిన చంద్రశేఖర్‌గౌడ్‌తో తాండూర్‌కు చెందిన రాజేశ్వరి(24)తో వివాహం జరిగింది. 2005 ఫిబ్రవరి 16న రాజేశ్వరి వరకట్న వేధింపులతో చనిపోయిందని, మృతురాలి తండ్రి పండిత్ రాజ్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పెండ్లి అయిన ఆరు నెలల నుంచి అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించడంతోనే చనిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అప్పటి ఎస్ఐ శ్రీనివాస్‌రావు కేసు నమోదు చేయగా, సీఐ సుబ్బరాయుడు కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అడిషనల్ పీపీ ఎస్ మురళీకృష్ణ కోర్టులో 12 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, నేరం రుజువు కావడంతో ఈ మేరకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## డికె సిఎం కాకపోవడం దురదృష్టం

### పార్టీ అధిష్టానం నిర్ణయానికి తలొగ్గాల్సి వచ్చింది

### డికె సోదరుడు, ఎంపి సురేశ్ అసంతృప్తి

న్యూఢిల్లీ,మే18,(ప్రజా మంటలు) : కర్ణాటక ముఖ్యంత్రి పీఠంపై కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. పార్టీ సీనియర్ నేత సిద్ధరామయ్యకు, డికె శివకుమార్‌లకు మధ్య రాజీ కుదర్చడంలో కాంగ్రెస్ అధిష్టానం విజయం సాధించింది. దీంతో సిద్ధరమాయ్యకు సీఎం పదవి కట్టబెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనున్నారు. ఈమేరకు పదవుల పంపకంపై




ఇరువురు నేతలు ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తున్నది. అయితే కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై డీకే శివకుమార్ సోదరడు బెంగళూరు రూరల్ ఎంపీ డీకే సురేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కర్ణాటక భవితవ్యం, పార్టీ భవిష్యత్ దృష్యా పార్టీ అధినాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు.

తన సోదరుడు ముఖ్యమంత్రి అవ్వాలనుకున్నారు. అయితే అది వాస్తవరూపం దాల్చలేదు. ఇది సంతోషం కలిగించే వార్త అని తాను అనుకోవడం లేదని సురేశ్ అన్నారు. ఓ సోదరుడిగా తాను నిరాశకు గురయ్యానని చెప్పారు. అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము దానికి అంగీకరించాల్సి వచ్చిందని వెల్లడించారు. అధికార పంపిణీ సూత్రానికి సంబంధించిన వివరాలను ఇప్పుడే చెప్పలేనని, ఏఐసీసీ ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తుందని తెలిపారు. తాము దానికోసం వేచిచూస్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివ కుమార్ ఆ పార్టీ శాసనసభాపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం 7 గంటలకు క్వీన్స్ రోడ్‌లోని ఇందిరా గాంధీ భవన్‌లో జరిగే సమావేశానికి హాజరు కావాలని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు లేఖలు రాశారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నూతన ముఖ్యమంత్రిని పార్టీ అధిష్ఠానం ప్రకటించనుంది. ఈ నెల 20న బెంగళరూలోని కంఠీరవ స్టేడియంలో కొత్త సీఎం ప్రమాణ స్వీకంర చేయనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

## అనారోగ్య సమస్యలతో
# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**మల్లాపూర్ మే 18 (ప్రజామంటలు):** మల్లాపూర్ గ్రామానికి చెందిన పసునూరి వెంకటస్వామి, 53 వయస్సు అనునతుడు గత కొంతకాలం నుండి అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండేవాడు. ఈ క్రమంలో గత రెండు రోజుల క్రితం వెంకటస్వామి తన పెద్ద కూతురు ఇంటికి వెళ్లినాడు. మే 18 ఉదయం 6 గంటల సమయంలో మొగిలిపేట గ్రామ శివారులోని భీమన్న గుడి వద్ద గల చెట్టుకు ఒక వ్యక్తి ఉరి వేసుకొని వేలాడుతూ ఉన్నాడని సమాచారం రాగా అట్టి వ్యక్తి జేబులో ఉన్న ఆధార్ కార్డు పరిశీలించి మల్లాపూర్ కు చెందిన వెంకటస్వామిగా గుర్తించి వాళ్ళ ఇంటి వారికి సమాచారం అందించగా మృతుని భార్య పసునూరి భూలక్ష్మి, వాళ్ళ కుటుంబ సభ్యుల వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. మృతుని భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని ఎస్ఐ నవీన్ తెలిపారు.

# ఎన్.టీ.పీ.సీ.లో స్వచ్ఛతా పక్వాడ

**సికింద్రాబాద్ మే 18 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కవాడిగూడ లోని ఎన్.టీ.పీ.సీ. సౌత్ రీజియన్ హెడ్ క్వార్టర్ కార్యాలయ అధికారులు స్వచ్చతా పక్వాడ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులపై పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పక్షం రోజుల స్వచ్ఛ పక్వాడ ఉత్సవాలల్లో భాగంగా ఎన్టీపీసీ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలసి కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడ శానిటేషన్ పనులు చేస్తామని రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సౌత్) దేబశీష్ చటోపాధ్యాయ్ ప్రతిజ్ఞ చేయించి,




చెత్త, చెదారం క్లియర్ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభాత్ ర్యాలీ పేర కార్యాలయ పరిసరాల్లో తిరిగి స్వచ్ఛ పక్వాడ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సంస్థ ఉద్యోగ సిబ్బందితో పాటు వారి ఫ్యామిలీ మెంబర్స్ కు స్వచ్ఛ భారత్ అంశంపై వ్యాసరచనా, పేయింటింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. తడి, పొడి చెత్తతో పాటు ఎలక్ట్రానిక్ వేస్టేజీ, ఎక్విప్ మెంట్ లను వేర్వేరుగా సేకరించి, విడిగా చెత్త బిన్ లలో వేయాలని అధికారులు సిబ్బందికి అవగాహన కల్పించారు.

## ప్రభుత్వం జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచడానికి ఉపన్యాసకుల (లెక్చరర్ల) విస్తృత ప్రచారం

**కోరుట్ల మే 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలు బలోపేతం చేయడంలో భాగంగా ప్రవేశాలను పెంచడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర కోరుట్ల అధ్యాపకులు గత వారం



రోజులుగా పట్టణంలోని విద్యార్థిని విద్యార్థులను ఇళ్ల వద్ద కలుస్తూ ప్రభుత్వ కళాశాలలోని సదుపాయాలు ప్రభుత్వ అందిస్తున్న పుస్తకాలు మరియు బేసిక్ లర్నింగ్ మెటీరియల్ గురించి అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది ఈ చక్కటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఉపన్యాసకులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్స్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జిందం రాజేష్ సంతోష్, శ్రీనివాస్, వంశీకృష్ణ , ప్రశాంత్, సాయి కృష్ణ, శిరీష్, సుబ్రహ్మణ్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీకి నష్టం చేసేవారిని
# పార్టీ నుండి సస్పెండ్ చేయ్యాలి

**ఇబ్రహీంపట్నం మే 18 (ప్రజా మంటలు):** బిజెపి పార్టీ కి నష్టం చేసే వారిని పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ ప్రాధానకార్యదర్శి సుంచు రణధీర్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని పార్టీ కార్యలయంలో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రణదిర్ మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల



శ్రీనివాస్ మెట్ పల్లి పటణం లో బుధవారం జరగిన ప్రైవేట్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులపై తన ప్రేమను వెల్లబోయటం, భీఆర్ ఎస్ పార్టీ మీద అభిమానం వుంటే వెంటనే బిజెపి కి రాజీనామా చేసి భీఆర్ఎస్ లో చేరాలి కానీ, బిజెపి పార్టీలో ఉంటు పార్టీకి నష్టం కలిగించే విధంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. మీ వ్యక్తి గత స్వలాభం కోసం తప్ప పార్టీకి ప్రయోజనం లేదని మీలాంటి వారి వల్ల సీనియర్ నాయకులు అని చెప్పుకుంటూ బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కోవర్పులుగా పని చేయడం సబబు కాదని, ఇలాంటి వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అద్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులను కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పుప్పాల నాగేష్, కార్యదర్శి వై. బాలు, మండల నాయకులు మనోజ్, రనిష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

**జనగామ మే 18 (ప్రజామంటలు):** లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. పిఆర్టియూ టీఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయంతో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక శ్రద్ధతో ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మండల స్థాయిలో అవార్డులు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత ఫలితాలు రావడానికి కృషించిన ఉపాధ్యాయుల కృషి అభినందించారు. కుటుంబంలో తల్లి అనారోగ్య కారణంగా ఆసుపత్రిపాలై మరణించిన కూడా మొక్కవోని ధైర్యంతో పదవ తరగతి పరీక్షలు రాసి 10 జీపీఏ సాధించిన కుమారి జి చందన తెలంగాణ మోడల్ పాఠశాల చౌడారం విద్యార్థినికి ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం ఎర్పాటు చేసిన ప్రోగ్రెసివ్



రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా శాఖను అభినందించారు. జిల్లా నుండి 10 జీపీఏ సాధించిన 14 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పిఆర్టియూ టియస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, మాజీ ఎంఎల్సి పూల రవీందర్, డిఈఓ కె. రాము, పెద్ది వెంకట నారాయణ గౌడ్, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, కనుకరాజు, ఎంఇఓ. బి. భగవాన్, ఏ. చంద్రారెడ్డి వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల, జిల్లా, రాష్ట్ర భాద్యులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పొంతన లేని సమాధానాలు

## ఎమ్మెల్సీ ఆగ్రహం

### జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం తూకం వేస్తున్నారా.. లారీలు సక్రమంగా వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకోగా.. ఐదు రోజులుగా లారీలు రావడం లేదని, తూకం వేయడం లేదని.. ఇప్పటికే వర్షాలతో ధాన్యం మొలకెత్తయని, తేమ శాతం వచ్చిన కొనుగోలు చేయడం లేదని, క్వింటాలుకు 5 కిలోలు కట్ చేస్తున్నారని రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎదుట వాపోయారు. అనంతరం జిల్లా అధికారులతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. ఇప్పటికే రైతులు అకాల వర్షాలతో పంట నష్టపోయి ఇబ్బందుల్లో ఉంటే ఆదుకో వల్సి న అధికారులు పట్టించుకోక పోవడంతో ఎలా అని ప్రశ్నించారు. తేమ శాతం వచ్చినా, ధాన్యం తూకం వేయకపోవడం లేదని, తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు లారీలు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణపై దృష్టి సారించాల్సిన అధికారులు ఏం చేస్తున్నట్టు అన్నారు. ఐదు రోజులుగా దాన్యం తరలించేందుకు లారీలు రాకపోవడంతో ఎప్పుడు వస్తాయో తెలియక రైతులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ధాన్యం తరలించేందుకు లారీలు పంపిస్తున్నామని అధికారి సమాధానమివ్వడంతో అక్కడే ఉన్నా ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలితో ఫోన్లో మాట్లాడించగా నిజమే లారీలు రావడం లేదని చెప్పడంతో అధికారుల మధ్య సమన్వయం కొరవడిందని స్పష్టమవుతోం



దన్నారు. లారీలను సకాలంలో పంపించక పోవడంతో తేమ శాతం వచ్చినా తూకం వేయకపోవడం తో రైతులు మరింత నష్టపోతున్నారు.

అనంతరం జెసితో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. మరోసారి వర్షం వస్తే నష్టపోయి ప్రమాదం ఉందని, రైతులే స్వయంగా మిల్లర్లు కోత విధించేందుకు అంగీకరించాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలకు లారీ పంపడం లేదని, లారీ పంపుతున్నామని రైతులను గోస పోసుకుంటున్నారని జెసి దృష్టికి తీసుకెళ్లారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తరలించేందుకు తక్షణమే లారీలు పంపించాలని, తూకం వేయాలని, కోతలు విధించకుండ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

# బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

### బీడీ కార్మికులు ర్యాలీ, నిరసన - ఆర్‌డిఓకు వినతిపత్రం

**కోరుట్ల మే 18 (ప్రజామంటలు):** ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) కలిగిన బీడీ కార్మికులకు 2014 కటాఫ్ డేటాను ఎత్తివేసి 2016 రూపాయలు ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించిన మాదిరిగా వెంటనే ఇవ్వాలని బీడీ కార్మిక సంఘం (ఏఐటి యూసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారాములు డిమాండ్ చేశారు. కోరుట్ల లో గురువారం బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలని, సి.ప్రభాకర్ భవన్ గోదాం రోడ్ నుండి సబ్ కలెక్టర్ (ఆర్‌డిఓ) కార్యాలయం వరకు బీడీ కార్మికులు ర్యాలీ నిర్వహిస్తూ నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్‌డిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీడీ కార్మిక సంఘం నేత సుతారి రాములు మాట్లాడుతూ 2018 పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 జూన్ 2న కటాఫ్ డేటా ఎత్తివేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు అమలు పరచడం లేదన్నారు. గత 7 ఏళ్ల నుండి దాదాపు ఉమ్మడి నాలుగు జిల్లాలో పదివేల మంది బీడీ కార్మికులు ఎదురుచూస్తున్నారు. పక్కన ఉన్న నిజామాబాద్ జిల్లాలలో జీవన భృతికోసం కటాఫ్ డేటాను ఎత్తివేసి జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసినట్టుగా కరీంనగర్ సిరిసిల్ల జగిత్యాల పెద్దపల్లి జిల్లాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా బీడీ కార్మికులకుఅవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే



మిగతా ప్రతిపక్షాల పైన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కూడా బీడీ కార్మికుల జీవాభివృద్ధి గురించి ప్రస్తావించాలని హితవు పలికారు. కార్మికులను విస్మరించిన ఎడలఅధికార పార్టీలతో సహా బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. పేద బీడీ కార్మికులకు సొంత స్థలం ఉన్న వారికి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు బడ్జెట్ సమావేశంలో 3 లక్షల రూపాయలు కేటాయించిన ఆర్థిక సాయం సరిపోదని 5 లక్షలకు పెంచాలని కోరారు. కోరుట్ల పట్టణంలో 13 గ్రామాల లోని టెలిఫోన్, శివాజీ, దేశాయ్, చార్భాయ్, సిజే పటేల్, మయూరి తదితర కంపెనీల




బీడీ కార్మికులు పెద్ద ఎత్తున ఎర్రజెండాలతో తరలివచ్చి నిరసన ర్యాలీ ధర్నా చేపట్టారు.

ఈ ధర్నాలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం, కార్యదర్శి ఎన్నం రాధ, సిపిఐ పార్టీ నేతలు రామిల్ల రాంబాబు, సాంబార్ మహేష్, మ్యాదరి గణేష్, అందె రామయ్య, వంశీకృష్ణ, కుసుమ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పచ్చదనం - పరిశుభ్రత అందరి బాధ్యత

## కంటి వెలుగు క్యాంపులను తనిఖీ

### ఆయిల్ పామ్ పంటల సాగు పరిశీలన

**జనగామ మే 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విసునూరు,చిన్న తొర్రూరు, గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమాలను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఇంటింటికి జరుగుతున్న సెగ్రిగేషన్, నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలను జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామము వార్డు పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలని లక్ష్యంతో సిబ్బంది పని చేయాలని అన్నారు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలాంటివని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామ కార్యదర్శి లు వారికి కేటాయించిన లక్ష్యాలను సమయానుకూలంగా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దేవరుప్పల మండలం చిన్నమడూరులో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో గ్రామంలో ఇంకా పరీక్షలకు హాజరుకాని వారి వివరాలను గుర్తించి వెంటనే పరీక్షలు చేయించుకొనుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు వైద్య పరీక్ష నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడుతూ.... వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక దిగుబడి కలిగిన ఈ పంటలను అందరూ ఎంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన



వెంట జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, ఉద్యానవన శాఖ అధికారి లత, ఎంపీడీవోలు అశోక్ కుమార్, సురేష్ కుమార్, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ అశోక్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్. జనగామ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఇతర అభివృద్ధి పనులను సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు, దేవరుప్పల మండలం సింగరాజు పల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నర్సరీని తనిఖీ చేశారు, పెద్ద పహాడ్ లోని రైస్ మిల్లు తనిఖీ చేశారు, జనగామ పట్టణంలోని మున్సిపల్ యాక్షన్ ప్లాన్ పై మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ రజిత, లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను గ్రామపంచాయతీ, మున్సిపల్, సంబంధిత విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డీఎస్ఓ రోజా రాణి, మున్సిపల్ కమిషనర్ రజిత సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.



## వనిత క్లబ్ గ్రేటర్ జనగామ
# కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**జనగామ మే 18 (ప్రజామంటలు):** వనిత క్లబ్ గ్రేటర్ జనగామ కార్య వర్గం ప్రమాణ స్వీకర మహోత్సవము గురువారం జనగామలో అట్ట హాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పూర్వ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆయిత రాములు మాట్లాడుతూ.... జనగామలో మహిళా క్లబ్ ఏర్పాటు చేసినందుకు చాల సంతోషం వ్యక్తపరుస్తూ ముందు ముందు వనిత క్లబ్ వారు ఎన్నో సేవ కార్యక్రమాలు చేయ్యాలని, ఇంటర్నేషనల్ నుండి ఫండ్ తెప్పించి సేవ కార్యక్రమాలు చేయ్యాలని అలాగే నూతనముగా ఎన్నుకున్న అధ్యక్షురాలిగా డాక్టర్ మాధంశెట్టి వరూధిని, కార్యదర్శి రాలుగా గంగిశెట్టి అనుజా, కోశాదికారులుగా పులిగిళ్ళ నాగమణి మిగితా కార్యవర్గాన్ని ముఖ్య అతిధి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారము చేయించారు. అధ్యక్షురాలు డాక్టర్ వరూధి ని వనిత క్లబ్ జనగామ నుండి, ప్రభుత్వ జూనియర్ కో- ఎడ్ కళాశాల ధర్మకంచ సిఇసి కాలేజీ టాపరు విఙ్ణేశ్ కు ఉన్నత చదువుల గురించి రూ. 5000 అందజేశారు. గవర్నర్ రవ్వ గీత మాట్లాడుతూ.... ముందు ముందు ఎన్నో సేవ కార్యక్రములు చేసి ఇంటర్ నేషనల్ లోనే మంచి పేరు ప్రాఖ్యతలు తేవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమములో పూర్వ జిల్లా గవర్నర్ లు దొడ్డ మోహన్ రావు, గార్లపాటి సంతోష్, ఎక్స్టెన్షన్ చైర్మన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, జిల్లా కార్యదర్శి పబ్బతి సునీత, గంప సాంబమూర్తి, ప్రాంతీయ చైర్మెన్ గార్లపాటి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ గార్లపాటి నిఖిల్, ఛాంబర్ అఫ్ కామర్స్ అద్యక్షులు పోకల లింగయ్య, కౌన్సిలర్ మహంకాళి హరి చంద్ర గుప్తా, వాసవి క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు, పడకంటి రవీందర్, మరయల అశోక్, బెగుజం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన సామల తిరుపతి

**గొల్లపల్లి మే 18 (ప్రజామంటలు):** వరంగల్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సామల తిరుపతి డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ విజయ కుమార్ మనుపాటి పర్యవేక్షణలో "మను ఫ్యాక్టరింగ్ సిస్టమ్స్ మేంటెనన్స్ ఫర్ స్మార్ట్ అండ్




సస్టెయినబుల్ ప్రొడక్షన్ " అనే అంశంపై తన పరిశోధన పూర్తి చేశారు.

తిరుపతి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ప్రొఫెసర్ జి.యస్. దంగాయచ్, మెకానికల్ విభాగం, మాలవియ నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జైపూర్, రాజస్థాన్ అతనికి పీహెచ్ పట్టాను ప్రధానం చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి తన పీహెచ్ డీ లో రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఇలా జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండల లోని రంగదామునిపల్లె గ్రామానికి చెందిన సామల రాజేశం, లక్ష్మిల కుమారుడు సామల తిరుపతి పట్టుదలతో చదివి అత్యున్నత పట్టా సాధించారు. సామల తిరుపతి రంగధామునిపల్లె లోని స్థానిక సెకండరీ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకొని, జగిత్యాల ఎస్వి జూనియర్ కళాశాలలో తన ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఆ తరువాత కరీంనగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో తన బిటెక్ మెకానికల్ విభాగంలో పూర్తి చేశారు. ఆ తరువాత గేట్ (గేట్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంటెక్ (ఎం.టెక్ ), మరియు పీహెచ్ (పి.హెచ్‌డి ) ని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ లో పూర్తి చేశారు. ఈ సందర్భంగా అతనిని పలువురు, తల్లిదండ్రులు, అధికారులు, అధ్యాపకులు, స్నేహితులు మరియు గ్రామస్థులు అభినందించారు.

## దొరికిన సెల్ ఫోను అప్పగింత
# సిఈఆర్ పోర్టల్ ద్వారా గుర్తింపు

**సైదాపూర్ మే 18 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కొయ్యాడ సమ్మయ్య అనే యువకుడు రోజువారీగా తన విధులను నిర్వహించుకొని ఇంటికి వెళ్లే మార్గమధ్యంలో కొయ్యాడ సమ్మయ్యకు ఒక సెల్ ఫోన్ క్రింద పడి ఉండడం చూసి, అరే ఫోను ఎవరిదో




పరేసుకోవడం జరిగిందని, ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి సెల్ ఫోన్ అత్యంత ప్రధాన మైనదిగా మారినటువంటి దిగా భావించిన కొయ్యాడ సమ్మయ్య, మార్గమధ్యంలో తనకు దొరికిన సెల్ ఫోను తీసుకొని బుధవారం సాయంకాలం సైదాపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సెల్ ఫోన్ నీ సైదాపూర్ ఎస్సై ఆరోగ్యం కి వివరంగా చెప్పి సెల్ ఫోన్ ని అందించడం జరిగింది. దొరికిన ఫోను ను ఎస్.ఐ. ఆరోగ్యం సిఈఆర్ పోర్టల్ ద్వారా గుర్తించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా నివాసి అయినటువంటి పులి శివశంకర్ సన్నాఫ్ గోవిందు రూరల్ చదలవాడ, సెల్ నంబర్ 998940636 గా గుర్తించి ప్రకాశం జిల్లా అభ్యర్థిగా సైదాపూర్ ఎస్సై ఆరోగ్యం కనుగొనినారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుని వివరణ తెలియజేసి తన ఫోను అప్పగించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్.ఐ. ఆరోగ్యం మాట్లాడుతూ... కొయ్యడ సమ్మయ్యకు దొరికిన సెల్ ఫోన్ ను నిజాయితీగా పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి అప్పగించడం జరిగిందని ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా జరుగుతాయని నిజాయితీగా సెల్ ఫోన్ ను అప్పగించినటువంటి కొయ్యాడ సమ్మయ్య ను తనకున్న నిజాయితీని చాటుకున్నందుకు పలువురు అభినందించారు.

## మొట్టమొదటిసారిగా హైదరాబాద్ అశ్వినిలో
# నిర్ధారణ అయిన ఆల్కహాల్ (మద్యం) ఎలర్జీ కేసు

### దేశంలో మొదటి లిక్కర్ అలర్జీ కేసు

**హైదరాబాద్ మే 18 (ప్రజామంటలు):** దేశంలో మొదటి లిక్కర్ అలర్జీ కేసు ఢిల్లీ దగ్గర ఆగ్రా ప్రాంతము నుండి వచ్చిన యువకుడికి ఆల్కహాల్ ఎలర్జీ నిర్ధారణ!

కొన్ని వేల మందికి ఇలాంటి పరిస్థితి ఉండవచ్చని, నిర్ధారణ కాని పరిస్థితి ఉందని డాక్టర్ వ్యాకరణం వెల్లడి. 36 సంవత్సరాల ఆగ్రా ప్రాంతానికి చెందిన జాన్,తన మిత్రులతో కలిసి రిసార్ట్ కి వెళ్లి పార్టీలో పాల్గొన్నాడు. కబుర్ల అనంతరం అందరూ కలిసి మద్యాన్ని సేవించడం ప్రారంభించారు. అందరితో పాటు తన గ్లాస్ లో ఉన్న మద్యాన్ని తాగిన జాన్, సరిగ్గా పదిహేను నిమిషాల తర్వాత, తన శారీరికమైన మార్పులు కనుక్కున్నాడు. ముఖమంతా ఎర్రబడింది. ముఖం వేడిగా మారడం. చర్మంపై దురదలు రావడం. ఛాతీ బరువుగా ఉండడం. ఛాతీ పట్టేసినట్టు ఆయాసంగా అనిపించడం. మైకం లాగా రావడం, తల దిమ్ముగా ఉండడం, పరిస్థితి గమనించి అప్రమత్తమైన మిత్రులు, తనని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి చేరేసరికి కొద్దిగా జాన్ పరిస్థితి విషమించింది.

వెంటనే చికిత్స అందించిన వైద్యులు, 12 గంటల తర్వాత, చికిత్సకు జాన్ ఆరోగ్యం మెరుగుపడడం మొదలైంది. ఇదిలా ఉండగా సరిగ్గా రెండు నెలల అనంతరం, మిత్రులతో జరిగిన ఓ విందులో పాల్గొన్న జాన్, మద్యం తాగి, మళ్లీ ఇదే పరిస్థితి ఎదుర్కొన్నాడు. అసలేం జరుగుతోంది? తన పరిస్థితి ఎందుకిలా విషమిస్తుంది?? ఇలాంటి ఇబ్బందులు- ప్రాణాపాయ స్థితి ఎందుకు వస్తుంది?? దీనిపై ఢిల్లీలోని వివిధ వైద్య నిష్ణాతుల దగ్గరికి సలహాల పై- వివిధ వైద్య పరీక్షలు నిర్వహించడం మొదలుపెట్టాడు. ఎంత పరీక్షించిన అంతుచిక్కని పరిస్థితులతో, అయోమయంలో పడ్డాడు జాన్. హైదరాబాదులోని అశ్విని ఎనర్జీ సెంటర్ 1800-425-0095 జాతీయ ఎలర్జీ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ కి ఫోన్ చేసి, తన గోడును వెలిబుచ్చారు. దీనికి స్పందించిన అలర్జీ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, సుమారు గంట సేపు మాట్లాడి, జాన్ ఆరోగ్యవివరాలు సేకరించారు. డాక్టర్ వ్యాకరణం నాగేశ్వరావు సలహా మేరకు ఆగ్రా నుండి, జాన్ తను అలవాటు ప్రకారం తీసుకుంటున్నా మద్యం సీసా త సహా హైదరాబాదుకు చేరారు. ప్రాథమిక పరీక్షలు నిర్ధారణ అనంతరం, జానకి అలర్జీ మార్పులు ఉన్నాయని తెలుసుకున్నారు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్.

రక్తంలో సీరం ఎల్జీ ఈ: 950% ITT ఊపిరితిత్తుల కంప్యూటర్ పరీక్షలో ఆస్తమా నిర్ధారణ. వంశపారపర్యంగా తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఎలర్జీ మార్పులు. సరిగ్గా ఇలాంటి పరిస్థితి, ఆరు సంవత్సరాల క్రితం ఎదుర్కొన్న జాన్. వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, 80 అలర్జీ పరీక్షలు (45 ఆహార సంభందిత ం 35 ప్రకృతి సంభందిత అలర్జీ) మరియు జాన్ ఆగ్రా నుండి వచ్చేటప్పుడు, తన వెంట తెచ్చుకున్న మద్యం



బాటిల్ లోని మద్యాన్ని 1ఎం ఎల్ సేకరించి అత్యాధునికమైన అలర్జీ స్కిన్ టెస్టింగ్ చేశారు. అలర్జీ ఫలితాలు, డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ జాన కు వెల్లడించారు.

జాన్ కీ అతి అరుదైన ఆల్కహాల్ ఓరల్ ఛాలెంజర్ టెస్ట్ (ఆల్క హాల్ ఓరల్ ఛాలెంజ్ టెస్ట్) నిర్వహించిన అనంతరం, ఆల్కహాల్‌కి ఎలర్జీ ఉన్నట్టు నిర్ధారణ అయినట్లు డాక్టర్ వ్యాకరణం తెలిపారు. ఆల్కహాల్ అలర్జీపై డాక్టర్ వ్యాకరణం వివరణ ఇస్తూ, సాధా రణంగా కేవలం మద్యం పదార్థానికి ఎలర్జీ ఉండడమే కాదు, మద్యం సేవించే టప్పుడు స్నాక్స్ ( చిరుతిండ్లు) తినడం అల వాటు ఉంటుంది. మద్యము తోపాటు సేవించే ఈ తిండి పదార్థాల్లో సాధారణంగా, నూనెలో వేయించి మసాలా పల్లీలు, బఠానీలు, మసాలా ఫుడ్ ఐటమ్స్, చికెన్ రోస్ట్, మటన్ రోస్ట్, తదితర పదార్థాలు తింటుంటారు. ఇటువంటి పదార్థాలను హై హిస్టమిన్ ఫుడ్ గా వైద్యపరంగా పరిగణిస్తాం అనగా, ఎలర్జీతో బాధపడేవారు ఇటువంటి పదార్థాలు తరచుగా తిన్నట్లైతే, శరీరములోని ఎలర్జీలను పెంచి, రక్తములోని "హిస్టమైన" రసాయన పదార్థం విపరీతంగా పెరిగి, ఫలితముగా ఇబ్బందులు పెట్రేగి భయంకరమైన ఎలర్జీలకు దారితీస్తాయి.

### ఆల్కహాల్ ఎలర్జీ వారికి సలహాలు.....

ఆల్కహాల్ ఎలర్జీ నిర్ధారణ అయిన అనంతరం, వారికి నిర్ధారణ అయిన మద్యం, శాశ్వతముగా వదలవలసి ఉంటుంది. అవసరమైతే ఆ మద్యం బ్రాండ్‌లోని మద్యం విపరీతముగా డైల్యూట్/ పలచన చేసి తాగ వలసింది ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో హై హిస్టమిన్ ఫుడ్, ఆల్కహాల్ సేవించే టప్పుడు స్వీకరించకూడదు. ఆల్కహాల్ సేవించే వారు ఆల్కహాల్ ఎలర్జీ నిర్ధారణ అనంతరం, వైద్య కారణాల కొరకు, మెరుగైన ఆరోగ్యము కొరకు, ఒక ఆరు నెలలు మద్యం సేవించడాన్ని దూరం పెట్టడం మంచిది. ఆల్కహాల్ సేవించే 30నిమిషాల ముందు, ఓ రకమైన యాంటీ హిస్టమైన్ మందులు, వైద్యుల సలహా మేరకు, తీసుకుంటే మంచిది. ఉబ్బసం, ఆయాసం, ఆస్తమా వంటి రోగాలతో బాధపడుతున్న వారు మద్యం సేవించే 30 నిమిషాల ముందు, తప్పనిసరిగా వైద్య సలహా మేరకు చతి మోస గొట్టాల్లో వాడే ఇన్హేలర్‌లు వాడవలసి ఉంటుంది. జాన్ కు అలర్జిక్ అర్టికేరియా (చర్మంపై దురదలు), అలర్జిక్ ఆస్తమా, ఆల్కహాల్ ఎలర్జీ ఉన్నట్టు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ నిర్ధారణ చేశారు. అశ్రద్ధ చేసినట్లయితే కొంతమందిలో ప్రాణాపాయ స్థితి అలర్జిక్ ఆంజియో ఎడిమా (పెదవుల వాయడం, ముఖం వాయటం, చేతులు వేయడం, మైకము రావడం), అలర్జీ అనఫైలక్సిస్ (కళ్ళు తిరగడం, శ్వాస ఇబ్బందిగా ఉండటం, చాతి బరువుగా ఉండటం, స్పృహ కోల్పోవడం) ఎదుర్కొనే అవకాశం లేకపోలేదని డాక్టర్ వ్యాకరణం వెల్లడించారు. జాన్ బాధపడుతున్న ఆల్కహాల్ ఎలర్జీ పరిస్థితిని అధిగమించడానికి, అత్యాధునికమైన అలర్జీ చికిత్స విధానంలో ఒకటైన ఇమ్యునోథెరపీ చికిత్స కొరకై, ఇట్టి అరుదైన వైద్య పరిస్థితుల్లో ఆల్కహాల్ సబ్ లింగ్యువల్ ఇమ్యునో థెరపీ అందించటానికి సాధ్యాఅసాధ్యాలపై డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ ప్రపంచ స్థాయి అలర్జీ వైద్య నిష్ణాతులతో సంప్రదిస్తు న్నారు. ఇది గనక సాధ్యమైతే ఆల్కహాల్ స్పెసిఫిక్ సబ్ లింగ్యువల్ ఇమ్యునో థెరపీ ఇచ్చే అవకాశం ఉంటుంది.

## మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన
# బిజెపి ఎం..పి బ్రిజేష్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలి

**జనగామ మే 18 (ప్రజామంటలు):** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజేష్ భూషణ్ ను కఠినంగా శిక్షించాలని జనగామ జిల్లా కేంద్రంలో ఎఐకెఎస్, సిఐటియు, ఎఐడిడబ్ల్యుఎ, ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వ ర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేశారు.మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ ఫెడరేషన్



ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు నిరసన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోవ డంతో మూడు మాసాల తరువాత ఆందోళన చేస్తున్నారు. వీరి పోరాటానికి మద్దతుగా జనగామ జిల్లాలో జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర కమిటీల పిలుపులో భాగంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఇర్రీ అహల్య, భూక్య చందు నాయక్, చుంచు విజేందర్,శభాన ,బాణోత్ ధర్మభిక్షం, అజ్మీరా సురేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం,బ్రిజ్ భూషణ్ సింగ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతో సహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. న్యాయమైన విచారణ మాత్రమే కోరుతున్నామని నిరసనకు దిగిన మల్లయోధులు పునరు ద్ఘాటించారు. మల్లయోధుల ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ ఫలితాలను బహిర్గతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ తో పాటు డబ్ల్యుఎఫ్ఐలో పనిచేస్తున్న మరికొందరు కోచ్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ప్రముఖ మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు "బేటీ బచావో బేటీ పడావో" అంటూ సంబరాలు చేసుకుంటూనే, మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితుడైన బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నిస్తోంది. దోషులను శిక్షించే వరకు తాము వెనక్కి తగ్గబోమని అగ్రశ్రేణి రెజ్లర్లు అంటున్నారు. నిందితులపై పోక్సో చట్టంతో పాటు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వేధింపులు ఆరోపణలపై న్యాయమైన విచారణ జరిపి అన్యాయం జరగకుండా చూడాలి. మన భవిష్యత్ అథ్లెట్లు వారి కలలను సాకారం చేసుకోవడానికి ఇలాంటి ఘటనలు కారణం కాకూడదు. పటిష్ట చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జోగు ప్రకాష్, చీర రజిత అంజమ్మ, శ్రీలాత చంద్రకళ చిర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సంస్థ
# జూమ్ మీటింగ్‌లో రేణుకుంట్ల మురళి

**జనగామ మే 19 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సంస్థ' అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓపెన్ థీమ్ పై జూమ్ సమావేశం




సంస్థ అధినేత కె.కుమార్ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలలనుండి కెనడా, యుకె, యుఎస్ఏ, పాకిస్థాన్, బ్రెజిల్, ఫిలిఫ్ఫిన్స్, సింగపూర్, ఇజ్రాయిల్, ఇండియా, గ్రీకు, నెదర్లాండ్స్, రోమానియా, దుబాయ్, నేపాల్, బంగ్లాదేశ్,జమైకా దేశాల నుండి నలభై మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని అనేక అంశాలు శాంతి సహనం, దేశభక్తి, తల్లి ప్రేమ,యుద్ధం దాని దుష్ఫలితాల పై రాసిన కవితలను ఆలపించారని, తెలంగాణ రాష్ట్రం నుండి చాలా చురుకుగా పాల్గొంటున్న సంస్థ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో డీ.అలెన్, నైమ చంచౌన్ ,డాక్టర్ గంగలక్ష్మి పట్నాయక్, రిచర్డ్ స్పైసక్,రేయ్ విటాకర్,రేణుకుంట్ల మురళి, నీలం సక్సేనా, బాబ్ వెలన్, మనటిటా హచిన్ సన్,అలెగ్జాంద్ర పెసరొపొలో,సతీష్ శ్రీ వాస్తవా, రొనితక్కర్, సరస్వతి పోస్వల్, ఐజాక్ కోహీన్, శ్రీధరన్ పరకొడే, గార్గి మిశ్రా, డామినిక్ వింద్రామ్,శ్యాం ప్రసాద్, డాక్టర్ రుపాలి సర్కార్ గౌర్, డాక్టర్ జహంగీర్ అలమ్ రుస్తుమ్, డాక్టర్ సుడిప్తా మిశ్రా, లక్ష్మణ్ రావు, సునిత హుస్సేన్, సుల్వియా అంగ్, రిస్యాఛుర్యా, ప్రభా శాస్త్రి, మిలిదాస్, మీనా చౌహాన్, డానీ ఇన్సే, లేయెబా హ్యుమానిటీ, బిసెర్కా, శాలిని నందకియొల్యార్, కస్తూరికా మిశ్రా, పద్మ సేటలూరి,అష్టబ్ తరీఖ, దుర్గాచారి, లెఫ్టినెంట్ గోపాల్ పుర్దానీ, అదితి కార్తీక్, మధు శర్మ, విరోనికా రోమ పింగాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాల్సింది పోయి
# అడ్డగోలు దోపిడీ చేస్తారా?

**జగిత్యాల మే 18 (ప్రజామంటలు):** జగిత్యాల్ రూరల్ మండలం జాబితపూర్ గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కటింగుల పేరుతో రైతులను ఇంకా ముంచుతున్నారని బిజెపి నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మండిపడ్డారు. జగిత్యాల రురల్ మండలంలోని జాభితాపూర్ ఐకేపీ సెంటర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం నాయకులు, బిజెపి జిల్లా నేతలతో ఆమె



సందర్శించారు. రైతులను ఆదుకుంటామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలాయని శ్రావణి మండిపడ్డారు.

రైస్ మిల్లర్లతో కుమ్మక్కవుతారా? ప్రకృతి నష్టానికి ఇప్పటికే కోలుకోలేని దెబ్బతిన్న రైతన్నను మీరు కూడా దోచుకుంటారా? ఆదుకోవాల్సింది పోయి అడ్డగోలు దోపిడీ చేస్తారా? ఇదేనా రైతుల పట్ల మీకున్న విధానం అంటూ ఆమె ప్రశ్నించారు. నెల రోజులు దాటుతున్న ధాన్యం కొనుగోలు పూర్తికావడం లేదని, కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. క్వింటాలుకు తరుగు పేరుతో 7 నుంచి 10 కిలోలు అదనంగా తరుగు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షానికి రైతులు సగం నష్టం పోతే, ప్రభుత్వ నిర్లక్ష్యానికి, దోపిడీకి పూర్తిగా మునుగుతున్నారని విమర్శించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా, కోతలు లేకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇన్చార్జి మినిస్టర్, ఎమ్మెల్యే ఎక్కడైనా గాని ధాన్యం కొనుగోలులో తరుగు చేసినట్లయితే క్రిమినల్ కేసులు పెడతాం అన్నారు కదా, మరి ఇప్పటివరకు ఎంతమంది మీద క్రిమినల్ కేసులు పెట్టారు? ఈ కార్యక్రమంలో బిజెపి రైతు నాయకులు పన్నాల తిరుపతి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల.తిరుపతి, రూరల్ మండలం వైస్ ప్రెసిడెంట్ కొలగాని నరేష్, కిసాన్ మోర్చా జగిత్యాల రూరల్ ఉపాధ్యక్షులు శెట్టి రవీందర్, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ అరిగేల.శ్రీకాంత్ మరియు గ్రామ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్

**కోరుట్ల టౌన్ మే 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించడం జరిగింది... ఈ సంధర్భంగా రైతులతో మాట్లాడి రైతులకు తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇది రైతులు ఎంతో శ్రమించి కష్టపడి పండించిన పంటను ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని అమ్మడానికి తీసుకువస్తే కళ్ళల్లో కూడా అరిగోస పడుతున్న రైతుల ఇబ్బందులను చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేయడం జరిగింది.. కొనుగోళ్ళ లో తీవ్ర జాప్యంతో పాటుగా ఒక క్వింటాలు కు ఐదు కిలోల వరకు కటింగ్ చేయడాన్ని రైతుల పక్షాన నిలిచి తీవ్రంగా ఖండించడం జరిగింది.తాలు తప్ప,అధిక తూకం,కటింగ్ ఇంకా ఎన్నో రకాలుగా రైతులను ఇబ్బందులు పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని ఇది రైతు భక్షక ప్రభుత్వం అని అన్నారు.. రైతులను మోసం చేసి, దోచుకున్న వారు బాగుపడింది చరిత్రలో లేదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి త్వరిత గతిన కొనుగోళ్లు, ధాన్యం తరలింపు,కటింగ్ చేయకుండా, అధిక తూకం వేయకుండా రైతుల పంట కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ, కాంగ్రెస్ నాయకులు పుల్లా రెడ్డి, హన్మక్క, వెంకటేష్, శంకర్, భూమయ్య, మరియు రైతులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో క్షుద్రపూజలు కలకలం

**జగిత్యాల మే18(ప్రజా మంటలు):** పట్టణంలోని మోతె స్మశాన వాటికలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి.స్మశాన వాటికలో శవాలను కాల్చిన చోట ఓ గుర్తు తెలియని వ్యక్తి పూజలు చేయడం, బుడిదని రాజుకోవడం అటుగా వెళ్తున్న పలువురు యువకులు చూసి సెల్ ఫోన్లో బందించి, ఆ



యువకుడి తరిమారు, ప్రస్తుతం ఆ వీడియో లు సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి..యువకుడి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఆ యువకుడు అర్ధరాత్రి పట్టణంలోని పలు వీధులలో నగ్నంగా తిరగడం తో స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు

## శునకాలకు నామకరణం చేసిన ఓ మాతృశ్రీ

**జగిత్యాల మే 18 (ప్రజా మంటలు):** జిల్లాలో వింత సంఘటన చోటు చేసుకుంది. పట్టణం లోని స్థానిక పోచమ్మ వాడలో పోతు రాజా నర్సు – గంగు దంపతులు ఇంటి సమీపంలో ఉంటున్న ఓ కుక్కఏప్రిల్ 28న ప్రసవించి, పది పిల్లలకు జన్మనిచ్చింది. కాగా గురువారం కు 21వ రోజు



కావడంతో ఆ శునకానికి పురుడు చేసి.. కుక్క పిల్లలకు నామకరణోత్సవం చేశారు. ఇందులో భాగంగా పిల్ల శునకాలకు కొత్త బట్టలు, కుల్లలు తొడిగారు. అందంగా అలంకరించి వాటికి నామకరణం చేశారు. అంతేకాదు చుట్టుపక్కల వారిని పిలిచి అన్నదానం చేశారు. భారతీయ సనాతన హైందవ ధర్మంలో అందరిలో గోవిందుడిని కాంచే తత్వం ఉందని, ఇది ప్రపంచానికే ఆదర్శమని గంగు పేర్కొన్నారు..

## చెక్క బండిపై కన్నతల్లిని కొండగట్టు దర్శనానికి తీసుకువెళ్లిన తనయుడు

**కొండగట్టు మే 18(ప్రజా మంటలు):** సృష్టికి మూలం అమ్మ,నవమాసాలు కని, అన్నీతానై సాకుతుంది అమ్మ,అమ్మే బిడ్డలకు అన్నీ ఇవ్వాలా, కన్నందుకు పుట్టిన పిల్లలు ఏం చెయ్యలేరా,చేస్తారు ఎందుకు చెయ్యలేరు,ఇక్కడ కనిపిస్తున్న కొడుకు అమ్మకోసం ఆరాటపడుతాడు,తన ప్రేమను పంచుతాడు,అమ్మ ఆరోగ్యం కోసం మండుటెండలో చెక్కబండిలో ఉంచి ప్రయాణం చేస్తున్నాడు...

ఇక్కడ చెక్కబండిలో తల్లీని ఉంచి రోడుపై తీసుకెళుతున్న ఇతనిపేరు మల్లయ్య,నిర్మల్ జిల్లా ఖానాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య తన తల్లీ అనారోగ్యం బాగుకోసం అమెను ఓ చెక్కబండిలో కూర్చోబెట్టుకొని సుమారు 70 కిలోమీటర్లు ప్రయాణించాడు.జగిత్యాల జిల్లా మల్యాల



మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకోవటంతోపాటు అక్కడ కొద్దిరోజులు గడిపితే తన తల్లి ఆరోగ్యం బాగుపడుతుందనే నమ్మకంతో ఈ సోమవారం ఖానాపూర్ నుంచి కర్రలతో తయారుచేసిన చెక్కబండిలో తల్లిని ఉంచి ప్రయాణం సాగించాడు.తన తల్లి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోందని,కొండగట్టుకు తీసుకెళ్తే కుదుటపడుతుందని భావించినట్లు మల్లయ్య చెపుతున్నాడు,స్వామీవారి చెంత ఉండి తిరుగు ప్రయాణం అయ్యాడు,మండుటెండలో మల్లాపూర్ మండలం గొర్రెపల్లి నుండి తన స్వగ్రామం ఖానాపూర్ వెళుతున్నాడు.తన బార్య మృతి చెందిందని తనకు అన్నీ అమ్మనేనని,అమ్మకోసం అమ్మ ఆరోగ్యం కోసం ఎక్కడికైన వెళుతానని అంటున్నాడు. తల్లికి నీరు అందిస్తూ, అక్కడక్కడ సేద తీరుతూ 70 కిలోమీటర్ల ప్రయాణం సాగిస్తున్నాడు.

# ఊరికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త : ఏ.వి. రంగనాథ్

**హనుమకొండ మే 18 (ప్రజామంటలు):** జిల్లాలోని ప్రజలు వేసవి సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త అని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ హెచ్చరించారు. ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం రూపొందించిన కరపత్రాన్ని సిపి, సంబంధిత అధికారులతో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చోరీల నివారణకు ప్రజలకు పలు సూచనలు చేసారు. ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదును భద్రపర్చుకోవాలని, బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలని, ఎక్కువరోజులు విహారయాత్రల్లో వుంటే పేపర్, పాల వారిని రావద్దని సూచించాలి పనిమనిషి వుంటే రోజు ఇంటి ముందు శుభ్రం చేయమనాలన్నారు. విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చని. ఎట్టి పరిస్థితుల్లో బయట గేటు తాళం వేయకూడదు, లోపలి నుండి బేదం పెట్టాలి. ఇంటిలోపల,



బయట లైటు వేసి వుంచాలని అపార్ట్మెంట్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సంబంధిత పోలీస్ స్టేషన్, ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర వుంచుకోవాలన్నారు. ప్రజలు పోలీసులు సమన్వయం కలిసి పని చేస్తే చోరీలను నియంత్రించుకోగలమని సూచించారు. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి. ఎవరైన కాలనీలోని, ఆపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కోత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక లేక డయల్ 100, వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 8712685294. క్రైమ్ డిసిపి నంబర్ 8712685103, క్రైమ్ ఏసిపి నంబర్ 8712685135, సిసిఎస్ ఇన్స్ పెక్టర్ 8712685136. సమాచారం అందించగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమములో క్రైం డిసిపి మురళీధర్, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, క్రైం ఏసిపి డేవిడ్ రాజు, కాజీపేట ఏసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి తిరుమల్, సిసిఎస్ ఇన్స్ పెక్టర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా శ్రీ గణపతి, మహాలక్ష్మి హెూమం, శత చండీ పారాయణం

**హైదరాబాద్ మే 18 (ప్రజా మంటలు):** మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి 17వ వార్షికోత్సవ వేడుకలు (ఉత్తర్ ప్రదేశ్ )కాశీ పట్టణంలో ఈనెల 17 తేదీన ప్రారంభం కాగా 18 తేదీ గురువారం ఉదయం మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకము ,శ్రీగణపతి, మహాలక్ష్మి హెూమము, సామూహిక శత చండీ పారాయణం నిర్వహించారు. మహన్యాస శత రుద్రాభిషేకం జరిగినంత సేపు భక్తులు స్వహస్తాలతో స్పటిక లింగానికి పంచామృతాలతో ఫల, రసాధులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాదులు మారేడు దళాలతో స్పటిక లింగాన్ని అలంకరించారు. సాయంత్రం స్థాపిత దేవతల పూజలు, సాంస్కృతిక, భజన కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ జరగగా బుధవారం సేవా సమితి వెబ్సైట్ లాంచింగ్ నిర్వహించి గురువారం కార్యక్రమాలను వెబ్సైట్లో చేర్చారు. 21వ తేదీ వరకు శ్రీ గణపతి మహాలక్ష్మి, సుదర్శన ,రుద్ర సహిత శత చండీ యాగం తో ఐదు రోజులపాటు వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు కొనసాగును. శ్రీ గణపతి సుదర్శన ,మహాలక్ష్మి హెూమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది . ఈ సందర్భంగా వేదికను సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేకంగా అలంకరించారు ఐదు రోజుల వార్షికోత్సవ కార్యక్రమాల్లో సర్వ సభ్యులతో పాటు సమితి అధ్యక్షులు ధోర్బల కృష్ణమూర్తి శర్మ ,ప్రధాన కార్యదర్శి ఘణపురం రాంప్రసాద్ శర్మ, కోశాధికారి యలమంచి రామకృష్ణ శర్మ, కన్వీనర్ మహాదేవభట్ల లక్ష్మణ ప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు వడిగిచర్ల విష్ణుమూర్తి శర్మ, జోషి రమేష్, మహదేవభట్ల దిలీప్ కుమార్ శర్మ , చలివేంద్రి భవాని, సంయుక్త కార్యదర్శి జోషి



సత్యనారాయణ రావు, రాజనాల వెంకటేశ్వర శర్మ, యలమంచి చంద్రశేఖర్ శర్మ ,కశోజ్జుల త్రివేణి, కార్యనిర్వాహక కార్యదర్శి సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ, వైదిక కార్యదర్శులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ,కూచి వంశీ కృష్ణశర్మ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మధునూరి మహాదేవశర్మ, వితల మురళీధర శర్మ, శ్రవణ్ కుమార్ ఆచార్యులు, గోళ్ళ గోవర్ధనశర్మ, నిమ్మ రాజు చంద్రశేఖర్ శర్మ, దోమడాల విశ్వనాథరావు, మామిడాల రాణి సంయుక్త, ముఖ్య సలహాదారులు నెమ్మాని విష్ణుమూర్తి శర్మ, డాక్టర్ తుమ్మూరి లక్ష్మణరావు, దామెర సత్యనారాయణ శర్మ,



యలమంచి వితలేశ్వరశర్మ తదితరుల నేతృత్వంలో, సర్వ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.

# సిఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు

### త్వరగా ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలి

### గృహనిర్మాణంపై సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలు

**అమరావతి,మే18,(వెలుతురు):** సీఆర్డీయే ప్రాంతంలో పేదలకు ఇళ్లనిర్మాణ పనులు వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సిఎం జగన్ అధధికారులను ఆదేశించారు. ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన అనంతరం.... వేగంగా నిర్మాణ పనులును ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇళ్లులేని నిరుపేదలకు సాధ్యమైనంత త్వరగా ఇళ్లు కట్టించి అప్పగించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పేదలకు ఎంతత్వరగా ఇళ్లు సమకూరిస్తే.. వారి జీవితాలు అంతగా బాగుపడతాయన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో పట్టాల పంపిణికీ అన్నిరకాల చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గృహనిర్మాణశాఖపై సీఎం వైయస్.జగన్ సమీక్ష చేపట్టారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎంకు అధికారులు వివరాలందించారు. ఇకపోతే సిఆర్డిఏ ప్రాంతంలో.ల్యాండ్ లెవలింగ్ పనులు చేశామన్న అధికారులు.సీఆర్డీయేప్రాంతంలో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంతో పాటుగా నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పంపిణీచేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని సీఎం ఆదేశించారు. 5024 టిడ్కో ఇళ్లను ప్రభుత్వం అందించనున్నది.




గడచిన 45 రోజుల్లో హౌసింగ్ కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేశామన్న అధికారులు, ఇప్పటివరకూ 3.70 లక్షల ఇల్లు పూర్తి చేశామని అన్నారు. రూఫ్ లెవల్.. ఆపైన నిర్మాణంలో ఉన్నవి 5.01లక్షల ఇళ్లు.త్వరలోనే వీటి నిర్మాణం పూర్తవుతుందని వెల్లడించారు. మరో 45 రోజుల్లో వీటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. బేస్మెంట్ లెవల్ దాటి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు 8.64లక్షలుపైనే.వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని అధికారులు తెలిపారు..సీఎం ఆదేశాలమేరకు జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్లు కూడా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్నారని వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణంలో వాడే మెటీరియల్ నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నామన్న అధికారులు, సీఎం ఆదేశాలమేరకే ఇళ్ల లబ్దిదారులైన మహిళలకు మరింత భరోసాగా బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం సాగుతోందన్నారు.

ఇప్పటివరకూ 11.03 లక్షలమందికి రూ. 35 వేల చొప్పున రుణాలు. రూ. 3886.76 కోట్లమేర పావలా వడ్డీకే రుణాలు అందించామని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్హెచ్సీఎల్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, సీసీఎల్ఏ సెక్రటరీ ఏ ఎండీ ఇంతియాజ్, ఏపి టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ లక్ష్మీషా, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తుది దశకు సర్వే రాళ్ళను నాటే ప్రక్రియ

### సిఎస్తో వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ వెల్లడి

**విజయవాడ,మే18,(వెలుతురు):** రీసర్వే, జాతీయ రహదారుల విస్తరణ, గృహ నిర్మాణాల స్టేజ్ కన్వర్షన్, తదితర అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. గురువారర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్ జవహర్ రెడ్డి ఆయన కార్యాలయర నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రీసర్వే, జాతీయ రహదారుల విస్తరణ, గృహ నిర్మాణాలు, జగనన్న పాల వెలువ, తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నురడి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో సర్వే రాళ్ళను నాటే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం అర్జీలను నాణ్యతతో అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరిస్తున్నామన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు వివిధ దశలలో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 3,345 గ్రామాలలోని 22,884 మరది పాడిరైతులను నమోదు చేశామన్నారు. వీరికి వైఎస్సార్ చేయూత, స్త్రీ నిధి, ఉన్నతి, బ్యారక్ లిరకేజ్ ద్వారా 2,041 పశువులను అరదిరచామన్నారు. వివిధ దశలలో చేపడుతున్న మల్టీపర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని మొదటి దశలలో 8 భవన నిర్మాణాలు పూర్తి చేశామని రెండవ దశలో 43 భవన నిర్మాణాలకు స్థల కేటాయింపు జరిగిరదనిజిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్రెడ్డికి వివరిరచారు.

వీడియోకాన్ఫరెన్స్లో జాయిరట్ కలెక్టర్ డా. పి సంపత్కుమార్, డిఆర్డిఏ పిడి కె. శ్రీనివాస్రావు, హౌసింగ్ యర.రజినీ కుమారి, వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నాగమణమ్మ, జిల్లా సర్వే అధికారి కె.సూర్యారావు, జిల్లా కోఆపరేటివ్ అధికారి సిహెచ్ శైలజ, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎ.నాగరాజ పశుసరవర్ధక శాఖ జెడి కె. విద్యాసాగర్ ఉద్యాన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్ ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com